నేటి కందం-నేటికి అందం

నాలుగు సంవత్సరములు
మేలుగ దేశమును గొలిచి మెరియగ , సేవా
కాలము మరి రెండేడులు
వీలుగ మన ప్రభుత "అగ్ని వీరుల" కొసగెన్ !!

(నాలుగు సంవత్సరములు పూర్తి చేసుకున్న అగ్ని వీరులకు ప్రభుత్వం మరో రెండు సంవత్సరాలు సేవ చేసే అవకాశం కల్పించింది. దీని వలన అగ్ని వీరులకు, దేశానికి ఎంతో మేలు కలుగుతుంది.)

-రాధశ్రీ
సెల్:9494481210



నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

చురక

కాళేశ్వరం పునరుద్ధరణ
కదులుతుంది ఇన్నాళ్లకు
సాగు త్రాగు నీరందని
సంక్షోభపు కన్నీళ్లకు.
గత ప్రభుత్వ తప్పిదాలు
గోలుమాలు రాజనీతి
సరిదిద్దుతూ ఇప్పుడైనా
సాగకుంటే లేదుఖ్యాతి.

-వేల్పుల నారాయణ
9440433475



హైదరాబాద్ శనివారం 7-11-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 • Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :33 సంచిక:84 పేజీలు:68 వెల: రూ.1/-

పంజాబ్‌లో కర్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో భారీ అగ్నిప్రమాదం.. నాలుగు బోగీలు దగ్ధం



పంజాబ్, నవంబర్ 6: సరాయ్ బంజారా రైల్వే స్టేషన్ సమీపంలో ఘోర రైలు ప్రమాదం సంభవించింది. కర్మభూమి ఎక్స్‌ప్రెస్‌కు చెందిన నాలుగు కోచ్‌లలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో నాలుగు బోగీలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. అయితే, ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అమృత్‌సర్ నుంచి న్యూ జల్పాయ్‌గురి వెళ్తున్న 12508 నంబర్ కర్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సరాయ్ బంజారా స్టేషన్ సమీపానికి రాగానే ఇంజిన్ నుంచి ఐదో బోగీలో తొలుత మంటలు కనిపించాయి. ఆ తర్వాత మరో మూడు బోగీలకు వ్యాపించాయి. దీంతో రైలులోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి రైలును నిలిపివేయడంతో ప్రయాణికులంతా సురక్షితంగా దిగిపోయారు.

ప్రయాణికులు పెను ముప్పు నుంచి తప్పించుకోవడంతో భారీగా ప్రాణనష్టం తప్పింది. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు, అత్యవసర సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. మంటలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. రైలు బోగీల్లో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడుతుండటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. ఘటనపై విచారణ చేపట్టిన అధికారులు షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అయితే, ప్రమాదానికి కచ్చితమైన కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

భూపాలపల్లి జిల్లాలో దారుణం.. ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య



నల్గొండ, నవంబర్ 6: భూపాలపల్లి మండలం గొల్లబుద్దారం (చిలకపల్లి) గ్రామ శివారులో యువకుడు అజ్మీరా చందు హత్య కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ హత్య కేసు విచారణలో మృతుడు చందును.. అతడి భార్య పావని, ఆమె ప్రియుడు సంతోశ్ కలిసి చంపేసినట్లు తేలింది. భార్య పావని వివాహేతర సంబంధానికి భర్త అజ్మీరా చందు అడ్డుగా ఉన్నాడనే కారణంతో అతడిని చంపేయాలని నిర్ణయించుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తన ప్రియుడు సంతోశ్‌తో కలిసి భర్త చందును హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. కుటుంబ బంధాలను పక్కనపెట్టి వివాహేతర సంబంధం కోసం కట్టుకున్న భర్తనే హతమార్చిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

అజ్మీరా చందు హత్య ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా అనుమానితులపై దృష్టి సారించగా, మృతుడి భార్య పావని, ఆమె ప్రియుడు సంతోశ్ పాత్ర ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వివాహేతర సంబంధం నేపథ్యంలోనే ఇద్దరూ కలిసి ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇప్పటికే పావని, సంతోశ్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో సరికొత్త చరిత్ర..
యూఎస్ కాంగ్రెస్‌కు 102 మంది డెమోక్రటిక్ మహిళలు

న్యూ ఢిల్లీ, నవంబర్ 6:తాజాగా జరిగిన అమెరికా మధ్యంతర ఎన్నికల్లో మహిళా ప్రాతినిధ్యం విషయంలో సరికొత్త చరిత్ర లిఖితమైంది. మొట్టమొదటిసారి వందమందికిపైగా డెమోక్రటిక్ మహిళలు ఆ దేశ కాంగ్రెస్‌కు ఎన్నికై చరిత్ర సృష్టించారు. ఇదే సమయంలో రిపబ్లికన్ మహిళా ప్రాతినిధ్యం మాత్రం తగ్గుముఖం పట్టింది. వాషింగ్ టన్ పోస్ట్ ప్రకారం ఇప్పటికే 102 మంది డెమోక్రటిక్ మహిళలు మిడ్‌టర్మ్ ఎన్నికల్లో విజయం సాధించారు. మరోవైపు రిపబ్లికన్ మహిళలు కేవలం 16 స్థానాలకే పరిమితం అయ్యారు. ఇంకా కొన్ని స్థానాల్లో ఫలితాలు తేలలేదు. అవి కూడా కలిపితే ఈ సంఖ్య 20కు చేరే అవకాశముంది. అలాగే ఎన్నికైన డెమోక్రటిక్ మహిళల సంఖ్య కూడా పెరగొచ్చు.

అమెరికా ప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్)లో మహిళల ప్రాతినిధ్యం 30 శాతం మేర ఉంటుందని ఓ అంచనా. ఆ దేశ చరిత్రలోనే ఇంత మంది స్త్రీలు కాంగ్రెస్‌కు ఎన్నికవడం ఇదే తొలిసారి. ప్రాతినిధ్యం పెరిగినా.. అమెరికాలో మహిళల జనాభాతో పోలిస్తే ఈ సంఖ్య తక్కువే. ఆ దేశ మొత్తం జనాభాలో 51 శాతం మహిళలున్నారు. కానీ హౌస్‌లో వీరి ప్రాతినిధ్యం 30 శాతమే ఉంది.

కాగా 2026 మధ్యంతర ఎన్నికల్లో మహిళలు సత్తా చాటారు. 15 మంది స్త్రీలు గవర్నర్‌గా ఎన్నికై చరిత్ర సృష్టించారు. జార్జియా రాష్ట్రానికి తొలి నల్లజాతి మహిళా గవర్నర్‌గా కీషా లాన్స్ బాటమ్స్ ఎన్నికవడం మరో విశేషం. ఈ విజయాలు అమెరికాలో మహిళా ప్రాతినిధ్యం క్రమంగా పెరుగుతోందనడానికి ఉదాహరణలని అక్కడి రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష.

మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో సిరిసిల్ల పోక్సో కోర్టు కీలక తీర్పు. దర్యాప్తు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 6:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పోలీస్ స్టేషన్లో నమోదైన మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్ శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి కి చెందిన ముద్రకోల చరణ్ అను అతడు సిరిసిల్ల పట్టణానికి చెందిన ఒక మైనర్ అమ్మాయి తో పరిచయం పెంచుకొని లైంగిక వేధించినాడు. బాలిక తల్లి పిర్యాదు మేరకు ముద్రకోల చరణ్ మీద వేములవాడ పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది.దర్యాప్తు అనంతరం డీఎస్పీ నాగేంద్రచారి కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేశారుకోర్టు విచారణలో భాగంగా కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ శ్రవణ్ యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మహేందర్ ,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 16 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాన్సీ వాదించగా, ఆధారాలు, సాక్షులను పరిశీలించిన న్యాయ మూర్తి నేరము రుజువు కావడంతో నిందితు డైన చరణ్ కు 20 సంవత్సరాలు జైలు శిక్ష, 1000/- జరిమానతో పాటుగా మైనర్ బాలికకు 30,000/- రూపాయల పరిహారం చెల్లించాలని తీర్పు వెల్లడించారు. మహిళల ,బాలికల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలు, విద్యార్థినులు ఎలాంటి వేధింపులకు గురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. నేరాలకు పాల్పడిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని, సమర్థవంతమైన దర్యాప్తు, పటిష్టమైన ప్రాసిక్యూషన్ సమన్వయంతో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు.ఈకేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ వీరప్రసాద్, ఎస్.ఐ శ్రావణ్ యాదవ్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఝాన్సి, కోర్టు కానిస్టేబుల్ , మహేందర్, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్స్ నవీన్, వెన్నెల, భరోసా లీగల్ సపోర్ట్ పర్సన్ లహరిక లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

అమెరికాలో నల్గొండ యువతి అదృశ్యం..
వాకింగ్‌కు వెళ్లి తిరిగిరాని శ్రీజా రెడ్డి!

నల్గొండ, నవంబర్ 6: ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లిన తెలంగాణ యువతి అదృశ్యమైంది. నల్గొండ జిల్లా కనగల్ మండలం శాబ్దుల్లాపురం గ్రామానికి చెందిన కోయ శ్రీజా రెడ్డి (23) అమెరికా లోని బోస్టన్‌లో కనిపించకుండా పోయింది. నవంబర్ 2న రాత్రి వాకింగ్‌కు వెళ్లిన ఆమె తిరిగి రాకపోవడంతో స్నేహితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాలుగు రోజులుగా ఆచూకీ లభించకపోవడంతో అమెరికాలోని తెలుగు ప్రజలతో పాటు స్వగ్రామంలోని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

శాబ్దుల్లాపురం గ్రామానికి చెందిన కోయ యాదగిరిరెడ్డి, రూప దంపతులకు శ్రీజ ఒక్కగానొక్క కుమార్తె. ఉన్నత చదువులు అభ్యసించాలనే లక్ష్యంతో ఏడాది క్రితం ఆమె అమెరికా వెళ్లింది. బోస్టన్‌లోని ఓ కళాశాలలో ఎంఎస్ రెండో సంవత్సరం చదువుతున్నారు. చదువుతోపాటు పార్ట్‌టైమ్ ఉద్యోగం కూడా చేస్తోంది. మరో ఆరు నెలల్లో కోర్సు పూర్తికావాల్సి ఉండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

శ్రీజ బోస్టన్‌లోని డోర్చెస్టర్ ప్రాంతంలో మరో ఎనిమిది మంది యువతులతో కలిసి నివాసం ఉంటోంది. నవంబర్ 2న కాలేజీకి వెళ్లి, పార్ట్‌టైమ్ ఉద్యోగం ముగించుకున్న అనంతరం తన గదికి చేరుకుంది. అదే రోజు రూమ్‌మేట్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించేందుకు స్నేహితులు ఏర్పాట్లు చేశారు. ఈ సెలబ్రేషన్స్‌కు వస్తానని చెప్పిన శ్రీజ.. కాసేపు వాకింగ్ చేసి వస్తానంటూ రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అయితే ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో స్నేహితులు ఆందోళన చెందారు. నవంబర్ 2న రాత్రి సుమారు 9.45 గంటల సమయంలో ఎడిసన్ గ్రీన్ సమీపంలో శ్రీజ చివరిసారిగా కనిపించినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది.

ఆమె బయటకు వెళ్లిన తర్వాత సెల్‌ఫోన్ సిగ్నల్ సుమారు అర కిలోమీటరు పరిధి వరకు మాత్రమే అందుబాటులో ఉందని, ఆ తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ అయిందని తండ్రి యాదగిరిరెడ్డి తెలిపారు. శ్రీజ ఎంతకీ తిరిగి రాకపోవడంతో స్నేహితులు ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. నవంబర్ 3న పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి గాలింపు ప్రారంభించారు.

శ్రీజ చివరిసారిగా కనిపించిన ప్రాంతం, సెల్‌ఫోన్ లొకేషన్ ఆధారంగా పోలీసులు పలు ప్రాంతాల్లో గాలింపు చేపట్టినట్లు సమాచారం. కార్సన్ బీచ్, హార్బర్ పాయింట్ పరిసర ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. తీర ప్రాంతాల్లో హెలికాప్టర్లు, డ్రోన్ల సాయంతోనూ గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఇప్పటివరకు ఆమె ఆచూకీ లభించలేదు.

మరోవైపు తమ కుమార్తె అదృశ్యమవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. గురువారం నల్గొండ పర్యటనకు వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి తమ కుమార్తె ఆచూకీ కనుగొనేలా సహాయం చేయాలని కోరారు.

దీపావళి వేళ ఆత్మీయ పలకరింపు!

సూర్యకుమార్ తనయుడిని ఎత్తుకున్న ప్రధాని మోదీ..
క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ కుటుంబంతో మోదీ సరదా ముచ్చట్లు
చిన్నారిని ఎత్తుకుని మురిసిపోయిన ప్రధాని
సూర్యకుమార్ కుమార్తెతోనూ ఆప్యాయంగా సంభాషణ



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : దీపావళి వేడుకల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, భారత క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ కుటుంబంతో ఆత్మీయంగా గడిపారు. ఈ సందర్భంగా సూర్యకుమార్ చిన్న కుమారుడిని మోదీ తన చేతుల్లోకి ఎత్తుకుని ఆప్యాయంగా పలకరించారు. ఆయన కుమార్తెతోనూ సరదాగా ముచ్చటించారు. పండుగ వేళ చోటుచేసుకున్న ఈ ఆహ్లాదకరమైన కలయిక కుటుంబ సభ్యుల్లో ఆనందాన్ని నింపింది. ప్రధాని మోదీ చిన్నారులతో ఆప్యాయంగా గడిపిన ఈ క్షణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీపావళి సంబరాల్లో ఈ భేటీ ఓ మధురమైన జ్ఞాపకంగా మిగిలింది.

హైదరాబాద్‌లో డీటీఎఫ్ దాడులు.. భారీగా డ్రగ్స్ పట్టివేత, ఒకరి అరెస్ట్

హైదరాబాద్, నవంబర్ 6: భాగ్యనగరంలో మరోసారి డ్రగ్స్ కలకలం రేగింది. డీటీఎఫ్ టీమ్ దాడుల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. నగరంలోని కుత్బుల్లాపూర్‌లో డ్రగ్స్ విక్రయాలపై డీటీఎఫ్ బృందం దాడులు నిర్వహించింది. కారులో డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకుంది. నిందితుడిని కుష్ లోయగా గుర్తించారు. అతడి వద్ద నుంచి భారీ మొత్తంలో వివిధ రకాల డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. డీటీఎఫ్ బృందం నిర్వహించిన తనిఖీల్లో నిందితుడి వద్ద 58 గ్రాముల ఓజీ కుష్ లభ్యమైంది. అదేవిధంగా 0.95 గ్రాముల ఎండీఎంఏ, రెండు ఎల్ఎస్‌డీ బ్లాట్స్‌ను అధికారులు పట్టుకున్నారు.

నిందితుడు డ్రగ్స్ విక్రయాలకు ఉపయోగిస్తున్న కారు, సెల్‌ఫోన్లను సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్, కారు, సెల్‌ఫోన్లతో పాటు నిందితుడిని కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ స్టేషన్‌కు డీటీఎఫ్ బృందం అప్పగించింది. కేసు నమోదు చేసిన ఎక్సైజ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడు డ్రగ్స్‌ను ఎక్కడి నుంచి తీసుకొచ్చాడు, అతడికి ఇంకా ఎవరితో అయినా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసుల విచారణ కొనసాగనుంది.

క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 6:(నేటినిజం ప్రతినిధి): స్కూల్‌లో దీపావళి పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పండుగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పూలు, దీపాలతో పాఠశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. దీపావళి పండుగ విశిష్టత, చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అనే సందేశాన్ని విద్యార్థులకు తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పండుగ సంప్రదాయాలు, సంస్కృతి, ఐకమత్యం మరియు సంతోషాన్ని పంచుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పర్యావరణహితంగా, సురక్షితంగా దీపావళి జరుపుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ × సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూ, దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు నింపాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేష్ మాట్లాడుతూ, విద్యార్థులందరూ జ్ఞానమనే వెలుగుతో తమ జీవితాలను ప్రకాశవంతం చేసుకోవాలని, మంచి విలువలు, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ ను వెంటనే విడుదల చేయాలి : మాజీ మంత్రి తలసాని

హైదరాబాద్, నవంబర్ 6:బీఆర్ఎస్ నాయకుడు దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ ను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని మాజీమంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. అధికార పార్టీ నేతలు నిరాధారమైన వ్యక్తిగత ఆరోపణలు చేస్తే ప్రశ్నించిన బాలరాజ్ యాదవ్ ను అరెస్ట్ చేయడం అక్రమమని తెలిపారు.

ప్రజాస్వామ్య బద్ధంగా విమర్శలు, ప్రతి విమర్శలు సహజమని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో తప్పుడు ఆరోపణలను ప్రశ్నించడం, ఖండించడం నేరమా. అని ప్రశ్నించారు. వెంటనే దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకులు
శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య గారి పేరుతో స్థాపించిన



డా॥ పట్టాభి కళా పీఠము
(ప్రతిభకు పట్టాభిషేకం)
(రి. 234/2010)
ఫ్లాట్ నెం. ఎ/404, శివ గ్రీన్ వ్యాలీ, గోరంట్ల, గుంటూరు - 522 034.

ఆహ్వానము

డా॥ పట్టాభి జయంతి –
పట్టాభి అవార్డ్స్–2025 ప్రదానోత్సవ సభ
(సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేకం)

తేది : 14-11-2026 (2వ శనివారం)
వేదిక : పెన్షనర్ల భవనం
తాలూకా కాంపౌండ్, బ్రాడీపేట, గుంటూరు.
సమయం : ఉదయం 10 గం॥లకు

సభా కార్యక్రమం

సభాధ్యక్షులు :
డా॥ తూములూరి రాజేంద్రప్రసాద్
అధ్యక్షులు, డా॥ పట్టాభి కళాపీఠము

ముఖ్య అతిథి :
గౌ॥ శ్రీమతి పాడపాటి తేజస్వినీ గారు
అధ్యక్షురాలు, ఆం.ప్ర. సృజనాత్మక, సాంస్కృతిక సమితి, అమరావతి

విశిష్ట అతిథి :
ఆచార్య వెలుదండ నిత్యానందరావు గారు
ఉపకులపతి, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్

నేటి శిశువు సంరక్షణే రేపటి ఆరోగ్యకర సమాజ నిర్మాణం

(07 నవంబర్ "శిశు సంరక్షణ దినం" సందర్భంగా)

అప్పుడే జన్మించిన సుందర, చిరుదరహాస నవజాత శిశువు సంరక్షణ మనందరి అతి పెద్ద బాధ్యత. పుట్టిన బిడ్డ సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదగడానికి తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు, పౌర సమాజం, ప్రభుత్వాల సమిష్టి బాధ్యత అని నమ్ముకొంటేనే రేపటి ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుంది. శిశు ఆరోగ్య ప్రాధాన్యాన్ని గుర్తించిన అమెరికా, యూరోప్ దేశాలు 1990ల్లో ప్రారంభించిన "శిశు సంరక్షణ దినం లేదా ఇన్ఫాంట్ ప్రొటెక్షన్ డే"ను ప్రతి ఏట 07 నవంబర్‌న ప్రపంచవ్యాప్తంగా పాటించుట ఆనవాయితీగా మారింది. అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లో నేటికీ నవజాత శిశు మరణాల రేటు అధికంగా నమోదు కావడం కలవరపరుస్తున్నది. నవజాత శిశువు శరీరం సున్నితంగా ఉంటుందని గమనించి ఆరోగ్యకర వాతావరణంలో పెంచడానికి ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలి. శిశువులో రోగనిరోధకశక్తి పెంచడం, సరైన సమయాల్లో టీకాలు ఇప్పించడం, పోషకాహారాన్ని అందించడం, ఇంటి పరిసరాల్లో పారిశుద్ధ్యం పాటించడం, తరుచుగా పిల్లల వైద్యుల సలహాలను తీసుకోవడం, పిల్లల పెంపకం పట్ల తగు అవగాహన కల్పించడం లాంటి లక్ష్యాలతో శిశు సంరక్షణ దినం పాటించడం జరుగుతోంది.

శిశు సంరక్షణ దినం-2026 :

ఈ ఏడాది శిశు సంరక్షణ దినం-2026 ఇతివృత్తంగా "శిశువుల సంరక్షణ, శారీరక పెరుగుదల, సంపూర్ణ అభివృద్ధి (ప్రొటెక్టింగ్, ప్రమోటింగ్, డెవలపింగ్ ఇన్‌ఫాంట్స్)" అనే అంశాన్ని తీసుకున్నారు. శిశు సంరక్షణ దినం వేదికగా పిల్లల భద్రత, క్రమ పద్ధతిలో పెంపకం, నవజాత శిశు హక్కులను కాపాడడం, అన్ని రకాలైన టీకాలను సరైన సమయాల్లో అందించడం, సమాజ బాధ్యతగా గుర్తించడం, తల్లితండ్రులకు సరైన అవగాహన కల్పించడం లాంటివి తప్పనిసరిగా అమలు చేయాలి. తల్లితండ్రులు ఆదర్శ జీవన విధానాలను పాటించడం, పిల్లల నిద్రను నియంత్రించడం, సమయానుకూలంగా పాలు పట్టించడం, చిన్నారుల భౌతిక క్రియలకు లేదా ఆటలకు ఆస్కారం ఇవ్వడం, పోషకాహారం అందించడం, వైద్యుల సలహాలను క్రమం తప్పకుండా తీసుకొని పాటించడం లాంటి టిప్స్ పాటిస్తే నేటి శిశువులు రేపటి ఆరోగ్యకర తరంగా మారతారని నమ్మాలి.

చిన్నారుల భారతం:

తల్లి గర్భంలోంచి పేగుబంధాన్ని తెంచుకొని జన్మించిన చిన్నారి అనారోగ్యంతో బాధ పడితే ఏ తల్లితండ్రులు భరించలేరు. ప్రపంచవ్యాప్తంగా ఏటా 50 లక్షల మంది చిన్నారులు మరణిస్తున్నారు. వీరిలో 95 శాతం వరకు అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే నమోదు అవుతున్నాయి. భారత్ లాంటి దేశాల్లో నవజాత శిశువులు ప్రతి ఏటా 2.5 కోట్లు జన్మిస్తుండగా, అందులో 10 లక్షల వరకు మరణించడం కడు విచారకరం. మన దేశంలో నేటికీ అధిక మొత్తంలో శిశు జననాలు ఇంట్లో లేదా సరైన వసతులు లేని ఆసుపత్రుల్లోనే పురుడు పోసుకుంటున్నారు. శిక్షణ పొందిన వైద్య సిబ్బంది లేదా మంత్రసానుల కొరతతో ప్రసవ సమయాల్లోనే మరణించడం గమనిస్తున్నాం. అత్యాధునిక వైద్య ఆరోగ్య పరిజ్ఞానం ఉన్న నేటి డిజిటల్ యుగంలో శిశు మరణాలు ప్రభుత్వాలకే కాకుండా మానవాళికి కూడా సిగ్గు చేటు. నివారించదగిన శిశు మరణాలకు అవగాహన అనే ఔషధంతో పెంచడం తల్లితండ్రుల ప్రధాన కర్తవ్యం.

భారత్‌లో శిశు మరణాల రేటు(ప్రతి వెయ్యికి 30 మంది)ను 30 లోపుకు తగ్గించడానికి ప్రభుత్వాలు ప్రణాళికలు అమలు పరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం, కుటుంబ ఆరోగ్యం, సంక్షేమ శాఖ, యూనిసెఫ్‌లతో కలిసి "నేషనల్ నియోనాటాలజీ ఫోరమ్" ప్రతి ఏట నవంబర్ 15-21 వరకు వారోత్సవాలను కూడా నిర్వహిస్తున్నారు.

శిశు ఆరోగ్యానికి పలు జాగ్రత్తలు:

తల్లి ఆరోగ్య ప్రభావం పిల్లలపై ప్రత్యక్షంగా పడుతుంది. తల్లులు సరైన పోషకాహారం తీసుకోవడం, రక్తహీనత లేకుండా జాగ్రత్త పడడం, పిల్లల్లో టీకాలతో రోగనిరోధకశక్తిని పెంచడం, శిక్షణ పొందిన మంత్రసానులతో ప్రసవం చేయించడం, నవజాత శిశువును వెచ్చని ప్రదేశంలో ఉంచడం, శిశువు వ్యాధి లక్షణాలను గమనిస్తూ వైద్యం చేయించడం, ముర్రుపాలను తప్పనిసరిగా పట్టించడం, కనీసం తొలి ఏడాది వరకు తల్లిపాలతోనే శిశువును పెంచడం, తల్లిబిడ్డలకు ఇన్‌ఫెక్షన్ కలుగకుండా చూడడం, తల్లితండ్రులకు పిల్లల పెంపకం పట్ల సంపూర్ణ అవగాహన కలిపించడం లాంటి టిప్స్ పాటించే విధంగా "శిశు సంరక్షణ దినం" వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి.

శిశు సంరక్షణ దినం వేదికగా పిల్లల పెంపకం పట్ల అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ రేపటి ప్రపంచ ప్రగతికి పునాదులు ఇవ్వగల సామర్థ్యాలు కలిగిన పౌర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వాముల మవుదాం, మన చిన్నారుల ఉజ్వల భవితకు అవసర పోషణనిద్దాం.



-మధుపాళీ
9949700037

దేశవ్యాప్త 'డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ప్రచార కార్యక్రమం-5'ను లాంఛనంగా ప్రారంభించనున్న డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూ ఢిల్లీ, నవంబర్ 6:దేశవ్యాప్త 'డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్' (డీఎల్‌సీ) ప్రచార కార్యక్రమం-5ను కేంద్ర సైన్స్-టెక్నాలజీ, భూ విజ్ఞ?నశాస్త్రాల శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), ప్రధాన మంత్రి కార్యాలయ శాఖ సహాయ మంత్రి, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్లు, అణు ఇంధనం, అంతరిక్షశాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ 2026 నవంబర్ 6న న్యూఢిల్లీ.. రైసినా రోడ్డులో గల నేషనల్ మీడియా సెంటర్లో లాంఛనంగా ప్రారంభిస్తారు.

దేశమంతటా 2,000కు పైగా నగరాలు, పట్టణాలను ఈ ప్రచార కార్యక్రమంలో చేరుస్తారు. 2026 నవంబర్ 30 వరకు నెల రోజుల పాటు కొనసాగనున్న ఈ ప్రచార కార్యక్రమాన్ని సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల శాఖ ఆధీనంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెన్షన్, పెన్షనర్స్ వెల్ఫేర్ (డీఓపీపీడబ్ల్యూ) ఏర్పాటు చేసింది. లైఫ్ సర్టిఫికెట్ల దాఖలు ప్రక్రియను మరింత మంది పింఛన్‌దారుల చెంతకు చేర్చడం, ఈ ప్రక్రియను సులువైందిగా తీర్చిదిద్దడం, మరింత అనుకూలమైందిగా ఉండేటట్లు చూడటం, ఇబ్బందులను తొలగించడం ఈ ప్రచార కార్యక్రమం లక్ష్యాలు. ఈ లక్ష్యాల సాధనకు డిజిటల్ సాంకేతికతను.. మరీ ముఖ్యంగా ముఖ గుర్తింపునకు జీవన్ ప్రమాణ్ యాప్‌ను ఉపయోగించుకుంటారు.

ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు (ఐపీపీబీ), భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ), ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతికత మంత్రిత్వ శాఖ (ఎమ్‌ఈఐటీవై), పింఛన్‌దారుల సంక్షేమ సంఘాల సహకారంతో నిర్వహిస్తారు. అలాగే కీలక మంత్రిత్వ శాఖలు, రక్షణ, రైల్వేలు, తపాలా, టెలికమ్యూనికేషన్స్ విభాగం సహా అనేక విభాగాలు, కార్మికుల భవిష్య నిధి సంస్థతో పాటు రాష్ట్ర ప్రభుత్వాల సహకారాన్ని కూడా తీసుకుంటారు.

ఎనభై ఏళ్లు, అంతకు పైబడిన వయస్సు కల సూపర్-సీనియర్ పింఛన్‌దారులు, మహిళా పింఛన్‌దారులతో పాటు ఆరోగ్యం పరంగా సమస్యలను ఎదుర్కొంటున్న పింఛన్‌దారుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటారు. వయస్సు వల్ల గాని, అశక్తత వల్ల గాని ప్రచార కార్యక్రమ నిర్వహణ స్థానాలకు చేరుకోలేకపోయే పింఛన్‌దారులను దృష్టిలో పెట్టుకొని వారి కోసం వారి ఇంటి వద్దే సేవలను అందజేయనున్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభించే వేళ, డాక్టర్ జితేంద్ర సింగ్ 'దేశవ్యాప్త డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ప్రచార కార్యక్రమం-4.0' కాలంలో సాధించిన ప్రగతి, అమలుచేసిన కార్యక్రమాలను వివరించే ఒక సంకలన గ్రంథాన్ని, ఒక కాఫీ టేబుల్ ఈ-బుక్‌ను ఆవిష్కరిస్తారు.

ఈ ప్రచార కార్యక్రమంలో పాలుపంచుకునే మంత్రిత్వ శాఖలు, విభాగాలు, బ్యాంకులు, ఇతర ఆసక్తిదారు సంస్థల సీనియర్ అధికారులకు తోడు పెన్షనర్ల అసోసియేషన్ల ప్రతినిధులు కూడా ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారని భావిస్తున్నారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ జోక్యంతో హైదరాబాద్ కేంద్ర కారాగారంలో లింగపరంగా వైవిధ్యమైన గుర్తింపు, వ్యక్తీకరణలు కలిగినవారి కోసం జెండర్ న్యూట్రల్ సెల్ ఏర్పాటు

న్యూ ఢిల్లీ, నవంబర్ 6: లింగపరంగా వైవిధ్యమైన గుర్తింపు, వ్యక్తీకరణలు కలిగిన వారి గౌరవాన్ని కాపాడేందుకు, తగిన వసతి సౌకర్యాలను కల్పించేందుకు ప్రత్యేక జెండర్ న్యూట్రల్ సెల్‌ను ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ కేంద్ర కారాగార అధికారులు భారత జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)కి తెలియజేశారు.

ట్రాన్స్‌జెండర్లు, ఎల్‌జీబీటీక్యూప్లస్ వర్గాల హక్కులకు సంబంధించిన విషయాలను పర్యవేక్షించేందుకు కమిషన్ నియమించిన ప్రత్యేక పర్యవేక్షకుడు 2026 అక్టోబర్ 8న జైలును సందర్శించిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నారు. తన పర్యటనలో ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి భరోసా ఇచ్చేలా ఎన్‌హెచ్‌ఆర్‌సీ, ఎంహెచ్‌ఏ సూచనలు అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.

హైదరాబాద్ కేంద్ర కారాగార సూపరింటెండెంట్ దీని అమలుకు సంబంధించిన నివేదికను కమిషన్‌కు అందజేశారు. దీనిలో జెండర్ న్యూట్రల్ సెల్ ఏర్పాటు చేయాలన్న సిఫార్సులను అమలు చేసినట్లు తెలియజేశారు. దీనితో పాటుగా ఈ సెల్‌లో ఉండేవారు తమ గుర్తింపునకు తగిన దుస్తులను ధరించేందుకు కూడా జైలు అధికారులు అనుమతినిచ్చారు.

కారాగారాల్లో లింగపరంగా విభిన్నమైన గుర్తింపులు, వ్యక్తీకరణలు కలిగిన వారి మానవ హక్కులు, గౌరవ పరిరక్షణను ప్రోత్సహించేందుకు కమిషన్ చేపడుతున్న ప్రయత్నాలను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది.

రైల్వే మంత్రిత్వశాఖకు పీఎం సూర్యఘర్ ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేసిన ఉపరాష్ట్రపతి

న్యూ ఢిల్లీ, నవంబర్ 6:న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న పునరుత్పాదక ఇంధన సదస్సు, ఎక్స్‌పో?2026 కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మక పీఎం సూర్యఘర్ ఎక్సలెన్స్ పురస్కారాన్ని రైల్వే మంత్రిత్వశాఖకు భారత ఉపరాష్ట్రపతి శ్రీ సీపీ రాధాకృష్ణన్ ప్రదానం చేశారు.

ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా "కేంద్ర మంత్రిత్వ శాఖలు/విభాగాల్లో అత్యధిక భవనాలకు సౌర విద్యుదీకరణ" విభాగంలో ఈ మంత్రిత్వశాఖ అగ్రస్థానంలో నిలిచింది. తద్వారా ప్రభుత్వ రంగ సంస్థల్లో పునరుత్పాదక ఇంధన వినియోగానికి సంబంధించి జాతీయ స్థాయిలో స్ఫూర్తిదాయకమైన ప్రమాణాన్ని నెలకొల్పింది.

దేశవ్యాప్తంగా రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్‌కు అనువుగా ఉన్న 15,868 భవనాలను రైల్వే మంత్రిత్వశాఖ గుర్తించింది. ఇప్పటి వరకు 12,495 భవనాల్లో రూఫ్‌టాప్ సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. ఇది గుర్తించిన భవనాల సంఖ్యలో 79 శాతంగా ఉంది. నిర్దేశించుకున్న 424 మెగావాట్ల లక్ష్యానికిగాను ఇప్పటికే 351 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని మంత్రిత్వశాఖ ప్రారంభించింది.

జాతీయ స్థాయిలో 77 కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో 39,135 భవనాలను గుర్తించారు. వాటిలో 25,984 భవనాలకు సౌర విద్యుద్దీకరణ పూర్తయింది. ఇది గుర్తించిన భవనాల సంఖ్యలో 66 శాతంగా ఉంది. జాతీయ స్థాయిలో సాధించిన ఈ విజయానికి రైల్వే మంత్రిత్వ శాఖ గణనీయమైన స్థాయిలో సహకారం అందించింది. గుర్తించిన వాటిలో మిగిలిన భవనాలకు సైతం 2027 మార్చి నాటికి సౌర విద్యుత్ శక్తిని ఏర్పాటు చేయడానికి రైల్వే మంత్రిత్వశాఖ కట్టుబడి ఉంది. భారతదేశానికి పర్యావరణహితమైన, ఇంధన సామర్థ్యం ఉన్న, సుస్థిరమైన భవిష్యత్తును అందించడంలో తన అంకితభావాన్ని పునరుద్ఘాటించింది.

ఘనంగా శ్రీ ధన్వంతరి నారాయణ జయంతి

ఆదర్శ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు ప్రజలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్ష సంఘం ఐక్యత, అభివృద్ధికి సమష్టి కృషి చేయాలని పిలుపు



కరీంనగర్, నవంబర్ 6: పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో శ్రీ ఆదర్శ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరి నారాయణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమా లు చేపట్టి స్వామివారికి పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు విష్ణు భక్తుల రవీందర్, ప్రధాన కార్యదర్శి నారాయణదాను శ్రీనివాన్, సంఘం నాయకులు మాట్లాడుతూ.. శ్రీ ధన్వంతరి నారాయణ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

సమాజంలో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు, కుల సంఘం ఐక్యత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ వేడుకల్లో నారా యణదాసు నర్సయ్య, నారాయణదాసు నంబయ్య, కొమరయ్య, రాజమల్లు, శ్రీనివాన్, వెంకటేష్, కుమార్, వివేక్, ప్రశాంత్, అజయ్, రాకేష్, నారాయణదాసు కుమారస్వామి, నాగసాగర్, శ్రీకాంత్, సోన్నాయిల వంశీకృష్ణ, అభిషేక్, కంది మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

కవ్వాల్ టైగర్ రిజర్వును ఎత్తివేయాలి!

ఎఫ్‌డీఓ కార్యాలయం ఎదుట సామాజిక పోరాట సమితి నిరసన పెద్దపులులకు ఈ ప్రాంతం అనువైన ఆవాసం కాదంటూ ఆందోళన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని భూమాచారి హెచ్చరిక



ఆదిలాబాద్, నవంబర్ 6:కవ్వాల్ టైగర్ రిజర్వును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సామాజిక పోరాట సమితి నాయకులు నిరసనకు దిగారు. పెద్దపులుల సంరక్షణకు ఈ ప్రాంతం అనువైన ఆవాస ప్రాంతం కాదని పేర్కొంటూ సమితి మండల కన్వీనర్ శ్రీరాముల భూమాచారి ఆధ్వర్యంలో శుక్రవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఎఫ్‌డీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు.

గత మూడు రోజులుగా జాతీయ పులుల సంరక్షణ ప్రాధికార సంస్థ (ఎన్‌టీసీఏ), జాతీయ వన్యప్రాణి మండలి (ఎన్‌బీడబ్ల్యూఎల్) బృందం కవ్వాల్ టైగర్ రిజర్వులో పర్యటిస్తున్న నేపథ్యంలో ఈ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు బ్యానర్ ప్రదర్శిస్తూ రిజర్వును ఎత్తివేయాలని నినాదాలు చేశారు.

అనంతరం భూమాచారి మాట్లాడుతూ.. టైగర్ జోన్ రద్దు కోసం చేస్తున్న పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

స్థానిక ప్రజల అవసరాల కోసం స్థానికంగా లభించే ఇసుకను వినియో గించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ నిరసనలో సామాజిక పోరాట సమితి నాయకులు అజ్మీర బద్రినాయక్, బెడద గోపాల్, బొంతల లక్ష్మణ్, ఎస్. జనార్దన్, చంద్రమౌళి సత్తయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గోదావరిలో మునిగి వ్యక్తి మృతి

ఆలయంలో మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చి స్నానానికి వెళ్లగా ప్రమాదం

కరీంనగర్, నవంబర్ 6: మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి గుడిరేవు సమీపంలోని గోదావరి నదిలో మునిగి మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని రాజురా మండలం గైరిగూడ గ్రామానికి చెందిన పెందుర్ దివాకర్ (26) తన భార్య స్నేహ, మరికొందరు బంధువులతో కలిసి నవంబర్ 4న రాత్రి దండేపల్లి మండలం గుడిరేవులోని పద్మల్‌పురి కాకో ఆలయానికి వచ్చాడు. అక్కడ మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చిన వారు గురువారం మధ్యాహ్నం ఆలయ సమీపంలోని గోదావరి నదికి వెళ్లారు.

మధ్యాహ్నం 12 గంటల సమయంలో దివాకర్ నదిలో స్నానానికి దిగాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీట మునిగిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని బయటకు తీశారు. మెరుగైన వైద్యం కోసం లక్సెట్టిపేట ఆనువత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే దివాకర్ మృతి చెందాడు. మృతుడి



భార్య స్నేహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజవర్ధన్ తెలిపారు.

హాకీ మైదానం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

గుంతలమయంగా మారిన క్రీడా ప్రాంగణానికి మరమ్మతులు దగ్గరుండి పనులను పర్యవేక్షించిన వెడ్మ బొజ్జు పటేల్ క్రీడాకారులతో మాట్లాడి సమస్యలు, అవసరాలపై ఆరా

ఆదిలాబాద్, నవంబర్ 6: క్రీడాకారులకు ఇచ్చిన హామీని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నిలబెట్టుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ పట్టణంలోని కేబీ కాంప్లెక్స్‌లో ఉన్న హాకీ క్రీడా మైదానం గుంతలమయంగా మారడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రీడాకారులకు ఊరట కల్పిం చారు. గతంలో క్రీడా పాఠశాలను సందర్శించిన సమయంలో మైదానానికి మరమ్మతులు చేయించి సుందరంగా తీర్చిదిద్దుతానని ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం పనులు ప్రారంభిం పజేశారు.

ట్రాక్టర్ సహాయంతో మైదానంలోని గుంతలను పూడ్చి చదును చేయించే పనులను ఎమ్మెల్యే దగ్గరుండి పర్యవేక్షించారు. క్రీడాకారులకు మెరుగైన మైదానం అందుబాటులోకి తీసుకు రావాలనే లక్ష్యంతో మరమ్మతు పనులు చేపట్టారు. అనంతరం క్రీడాకారులతో ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.

మహిళల నేతృత్వంలోని ఎంఎస్ఎంఈలకు మద్దతిచ్చేందుకు ఎస్ఆర్ఐ నిధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ



న్యూ ఢిల్లీ, నవంబర్ 6:మ హిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్స హించే యశస్వినీ ప్రచార కార్య క్రమంలో భాగంగా మహిళల నేతృత్వంలోని ఎంఎస్ఎంఈలకు మద్దతిచ్చేందుకు ఆత్మనిర్భర్ భారత్ (ఎన్ఆర్ఐ) నిధిపై అవగాహన కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్యత రహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ 2026 నవంబర్ 4న న్యూఢిల్లీ లోని కర్తవ్య భవన్-3లో నిర్వహి ంచింది. ఈ కార్యక్రమానికి ఎంఎస్ఎంఈ శాఖ కార్యదర్శి శ్రీ భరత్ ఖేరా అధ్యక్షత వహించారు.

ఈ సదస్సులో దేశవ్యాప్తంగా 60 మందికి పైగా మహిళా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. వీరితో పాటు ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, పరిశ్రమల సంఘాల ప్రతినిధులు, ఎన్ఎస్ ఐసీ వెంచర్ క్యాపిటల్ ఫండ్ లిమిటెడ్ (ఎన్వీసీఎఫ్ఎల్), ఎస్ బీఐ వెంచర్స్ లిమిటెడ్ (ఎస్వీ ఎల్), ఎస్ఆర్ఐ నిధి కింద ఉన్న అనుబంధ నిధులు, నీతి ఆయోగ్ కు చెందిన మహిళా పారిశ్రా మికవేత్తల వేదిక(డబ్ల్యూఈపీ), అటల్ ఇంక్యుబేషన్ సెంటర్-అలీప్ మహిళా పారిశ్రామికవేత్తల కేంద్రం ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి, అభివృద్ధి కమిషనర్ డాక్టర్ రజనీష్ ఎస్ ఆర్ఐ నిధి ప్రస్థానాన్ని వివరిం చారు. సంప్రదాయ రుణాలకే పరిమితం కాకుండా, ఎంఎస్ ఎంఈలకు ఈక్విటీ పెట్టుబడి రూపంలో మద్దతు అందించాలనే ఉద్దేశంతో ఈ నిధిని రూపొం దించినట్లు తెలిపారు. ఇందు కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 10,000 కోట్ల నిధుల కేటాయి ంపునకు కట్టుబడి ఉండగా, ప్రైవేటు పెట్టుబడిదారులు అంతకు నాలుగు రెట్లు పెట్టుబ డులు సమకూరుస్తారని అంచనా వేసినట్లు వివరించారు. ఎస్ఆర్ఐ నిధి ద్వారా పెట్టుబడులు పొం దిన పలు సంస్థల టర్నోవర్ కేవలం రెండు నుంచి మూడేళ్ల వ్యవధిలోనే మూడు నుంచి నాలుగు రెట్లు పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఆ సంస్థలు ప్రైవేటు వనరుల నుంచి మరిన్ని పెట్టుబ డులను కూడా సమీక రించుకున్నాయని తెలిపారు. ఈ ఫండ్ గురించి తమ సభ్యులకు తెలియజేయాలని కార్యక్రమంలో పాల్గొన్న పరిశ్రమల సంఘాల ప్రతినిధులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రారంభోపన్యాసంలో ఎంఎస్ఎంఈ శాఖ కార్యదర్శి శ్రీ భరత్ ఖేరా మాట్లాడుతూ.. 2026 అక్టోబర్ 30 నాటికి ఉద్యమ్, ఉద్యమ్ అసిస్ట్ వేదికల్లో నమోదు అయిన వారి సంఖ్య 10 కోట్లు దాటిందని తెలిపారు. దీనివల్ల సంస్థలను అధికారిక వ్యవస్థలోకి తీసుకురావడంలో ఉన్న అంతరం తొలగిందని పేర్కొన్నారు. ఈ నమోదుల్లో మహిళల యాజ మాన్యంలోని సంస్థలు 37.6 శాతం ఉన్నాయని, ఈ వాటాను 50 శాతానికి పెంచే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. సంస్థల అధికారిక నమోదు ప్రక్రియ పూర్తవుతున్న నేపథ్యంలో, ఎంఎస్ఎంఈలు మరింత విస్తరించేలా సహక రించాల్సిన బాధ్యత మంత్రిత్వ శాఖపై పెరిగిందని, ఇందుకు వృద్ధి మూలధనం అత్యంత కీలకమని ఆయన అన్నారు.

ఎస్ఆర్ఐ నిధి కింద రూ. 10,000 కోట్ల నిధిలో ఇప్పటి వరకు రూ.8,305 కోట్ల నిధుల సమీకరణ జరిగిందని, ప్రైవేటు వెంచర్ క్యాపిటల్, ప్రైవేటు ఈక్విటీ ఫండ్ల ద్వారా దాదాపు రూ.48,000 కోట్ల పెట్టుబడులు సమీకరించినట్లు శ్రీ ఖేరా వివరించారు. ఈ ఫండ్ పరిధిలో 72 డాటర్ ఫండ్స్ ఎంప్యానెల్ అయ్యాయని తెలిపారు. ఇప్పటికే 824 ఎంఎస్ఎంఈల్లో రూ.21, 330 కోట్ల పెట్టుబడులు పెట్టగా, వాటిలో సుమారు 74 శాతం సూక్ష్మ సంస్థలేనని పేర్కొన్నారు. మద్దతు పొందిన సంస్థల్లో 77 పెద్ద కేటగిరీకి ఎదగగా, ఆరు సంస్థలు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదయ్యాయని, 32 సంస్థల్లో లాభాలతో పెట్టుబడుల ఉ పసంహరణ ప్రక్రియ పూర్తయి ందని తెలిపారు. డాటర్ ఫండ్స్ పెట్టేందుకు ఆస్తులు లేదా సుదీర్ఘ ఆర్థిక లావాదేవీల రికార్డులు లేని మహిళా పారిశ్రామికవేత్తలకు అనువైన వెసులుబాటు కల్పిం చాల్సిన అవసరాన్ని కూడా వివరించారు. ప్రభుత్వ ఈ-మార్కె ట్ప్లేస్ (జీఈఎం), ఓఎన్డీసీ, ఎగుమతుల ద్వారా మార్కెట్ అవకాశాలను కల్పిం చడంతో పెట్టుబడులను అనుసం ధానించాలని సూచించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమా లను క్రమం తప్పకుండా నిర్వహించడం కూడా ముఖ్యమని చెప్పారు.

'ఎస్ఆర్ఐ ఫండ్ స్వరూపం, డాటర్ ఫండ్స్ పాత్ర' అనే అంశంపై జరిగిన రెండో సమా వేశంలో ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ అదనపు అభివృద్ధి కమిషనర్ శ్రీ ప్రవీణ్ కుమార్ ఈ ఫండ్ నిర్మాణాన్ని వివరించారు. మదర్ ఫండ్ నేరుగా కాకుండా డాటర్ ఫండ్స్ ద్వారా మాత్రమే పెట్టుబడులు పెడుతుందని, డాటర్ ఫండ్స్ ఎంఎస్ఎంఈల్లో పెట్టుబడులు పెడతాయని తెలిపారు. ఎన్ఎస్ఐసీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సుభ్రాన్షు శేఖర్ ఆచార్య ఎంఎస్ఎంఈ వ్యవస్థలోని లోటుపాట్లను వివరి ంచడంతో పాటు, ఈక్విటీ నిధుల సమీకరణ వల్ల కలిగే ప్రయో జనాలను పారిశ్రామికవేత్తలకు తెలియజేశారు. ఎస్ఆర్ఐ నిధి పెట్టుబడి నిర్వాహక సంస్థ అయిన ఎస్బీఐ వెంచర్స్ లిమిటెడ్ ఎండీ, సీ ఈఓ శ్రీ ప్రేమ్ ప్రభాకర్ మాట్లాడుతూ.. వృద్ధి చెందుతున్న సంస్థలకు ఈక్విటీ పెట్టుబడులు వ్యూహాత్మకంగా ఎంతో విలువై నవని పేర్కొన్నారు. ఎందుకంటే దీనికి పూచీకత్తు అవసరం లేదని, పెట్టుబడిదారులు సంబంధిత రంగంలో ప్రత్యేక మార్గద ర్శకత్వం, నిరంతర సహకారం అందిస్తారని వివరించారు. డాట ర్ ఫండ్స్ ప్రతినిధులు పెట్టుబ డులకు సంబంధించిన ప్రమాణా లను వివరించారు. బలమైన మార్కెట్, సమర్థవంతమైన బృందం, విస్తరించగల వ్యాపార నమూనా, ఆడిట్ చేసిన ఆర్థిక నివేదికలు, ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వంటి తగిన సంస్థాగత నిర్మాణంతో కూడిన పాలనా సంసిద్ధత, పెట్టుబడి మొత్తాన్ని వినియోగించే విధానంపై స్పష్టత వంటి అంశాలను పరిశీలిస్తామని తెలిపారు. పెట్టుబడుల కోసం దరఖాస్తుల పరిశీలన నుంచి సమగ్ర తనిఖీ, పత్రాల సమర్పణ వరకు అనుసరించాల్సిన సాధా రణ దశలపై పారిశ్రామికవేత్తలకు సూచనలు ఇచ్చారు.

వ్యవస్థాగత భాగస్వాముల ద్వారా మహిళా పారిశ్రామికవేత్త లకు అందుబాటులో ఉన్న సహకారంపై మూడో సమావేశం దృష్టి సారించింది. అటల్ ఇంక్యుబేషన్ సెంటర్-అలీప్ మహిళా పారిశ్రామికవేత్తల కేంద్రం, నీతి ఆయోగ్కు చెందిన మహిళా పారిశ్రామిక వేత్తల వేదిక(డబ్ల్యూఈపీ) ప్రతినిధులు మహిళా పారిశ్రామికవేత్తలకు అందించే వివిధ సేవలను వివరించారు. వీటిలో ఇంక్యుబేషన్, మార్గదర్శకత్వం, మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వ పథకాల సమాచారాన్ని పొంద డం, నిబంధనల అమలుకు సంబంధించిన సహకారం ఉ న్నాయి. ఈ వర్క్షాప్ రూపక ల్పన, ప్రణాళిక, నిర్వహణకు సంబంధించిన సాంకేతిక సహకా రాన్ని వ్యవస్థాగత భాగస్వామి మైక్రోసేవ్ కన్సల్టింగ్ (ఎంఎస్సీ) అందించింది.

చివరి సమావేశంలో నిర్వహి ంచిన ప్రశ్నోత్తర కార్యక్రమం పరస్పర చర్చకు వేదికగా నిలిచింది. ఇందులో పాల్గొన్న వారు డాటర్ ఫండ్స్ను ఎలా సంప్రదించాలి, వ్యక్తిగత యాజ మా న్య సంస్థలకు పెట్టుబడులు పొందేందుకు అవసరమైన సంసిద్ధత, రంగాలవారీగా ప్రత్యేకంగా పనిచేసే ఫండ్స్, సాంకేతికత, మౌలిక సదుపా యాల సహకారం వంటి అంశా లను ప్రస్తావించారు. ఎస్ఆర్ఐ నిధి ప్రత్యేక ప్రయోజన సంస్థ (ఎస్పీవీ) అయిన ఎన్ఎస్ఐసీ వెంచర్ క్యాపిటల్ ఫండ్ లిమిటెడ్ వెబ్సైట్లో 72 డాటర్ ఫండ్స్ వివరాలు అందుబాటులో ఉ న్నాయని తెలిపారు.

ఆయా ఫండ్స్ దృష్టి సారించే రంగాలు, సంప్రదింపు వివరాలు కూడా అందులో పొందుపరిచినట్లు వెల్లడించారు. భవిష్యత్తులోనూ యశస్వినీ ప్రచార కార్యక్రమం ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు తమ మంత్రిత్వ శాఖ నిరంతర సహకా రం అందిస్తుందని హామీ ఇవ్వడంతో ఈ వర్క్షాప్ ముగిసింది.

కాలేజీ బస్సు ఢీకొని యువకుడు దుర్మరణం

ఓవర్టేక్ చేసే క్రమంలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన బస్సు

తలకు తీవ్ర గాయమై సంఘటనా స్థలంలోనే మృతి

కరీంనగర్, నవంబర్ 6:కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్స్టే షన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమా దం చోటుచేసుకుంది. కళాశాల బస్సు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ యువ కుడు అక్కడికక్కడే మృతిచెందాడు. సుభాష్నగర్ రోడ్ నంబర్?1 వద్ద గురువారం సాయంత్రం 5.45 గంటల సమయంలో ఈ ప్రమా దం జరిగింది.

పోలీసుల వివరాల ప్రకా రం.. కిసాన్నగర్కు చెందిన రంగుల వినయ్ (21), తండ్రి అనిల్, విద్యార్థి. గురువారం సాయంత్రం తన ద్విచక్ర వాహ నంపై వెళ్తుండగా.. వెనుక నుంచి వచ్చిన కళాశాల బస్సు ఓవర్టేక్ చేసే క్రమంలో అతడి వాహనాన్ని పక్క నుంచి ఢీకొట్టింది. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా, అతివేగంగా నడపడం వల్లే ప్రమాదం జరిగిన ట్లు ప్రాథమికంగా తెలుస్తోంది.

బస్సు ఢీకొట్టడంతో వినయ్ రోడ్డుపై పడిపోయాడు. ఈ క్రమంలో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జి. తిరుమల్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. అక్కడ ఉన్నవారి నుంచి వివరాలు సేకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026పై తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో అవగాహన, శిక్షణ కార్యక్రమం



న్యూ ఢిల్లీ, నవంబర్ 6:తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) నవంబర్ 5, 2026న హైదరాబాద్లోని సనత్నగర్లో గల ప ర్యావరణ భవన్లో ఘన వ్యర్థాల నిర్వహణ నిబం ధనలు-2026పై అవగాహనతో పాటు ఆచరణా త్మక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. కొత్త నిబంధనల ప్రకారం సంబంధిత ప్రభుత్వ శాఖలు, జిల్లా కలెక్టర్లు, పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థలకు ఉన్న చట్టబద్ధమైన విధులు, బాధ్యతలపై అవగా హన కల్పించడమే లక్ష్యంగా ప్రత్యక్షంగా, ఆన్లైన్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) నిర్వహించే ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్డబ్ల్యూఎం) కేంద్రీకృత ఆన్ లైన్ పోర్టల్ను ఎలా ఉపయోగించాలో ఆచరణలో చూపించడం కూడా కార్యక్రమ లక్ష్యం.

ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధన లు-2026కు రాష్ట్ర నోడల్ అధికారిగా, రాష్ట్ర మాస్టర్ ట్రైనర్గా వ్యవహరిస్తున్న టీజీపీసీబీ సీనియర్ పర్యావరణ ఇంజినీర్ శ్రీమతి ఎం. సుజనా శ్రీ శిక్షణ ఇచ్చారు. టీజీపీసీబీ సభ్య కార్యదర్శి పర్య వేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ (ఎంఏయూడీ), పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ (పీఆర్ఆర్డీ), జిల్లా కలెక్టర్లు, పట్టణ స్థానిక సంస్థలు (యూఎల్బీలు), గ్రామీణ స్థానిక సంస్థలు (ఆర్ఎల్బీలు), గ్రామ పంచాయతీలు (జీపీలు), పెద్ద మొత్తంలో వ్యర్థాలు ఉత్పత్తి చేసేవారి (బీడబ్ల్యూజీలు) చట్టబద్ధమైన బాధ్యతలను ఆ శిక్షణ కార్యక్రమంలో వివరించారు.

సీపీసీబీ కేంద్రీకృత ఆన్లైన్ ఎస్డబ్ల్యూఎం పోర్టల్ ఎలా పనిచేస్తుందో ముందుగా వివరి ంచారు. ఆ తర్వాత పోర్టల్లోని సదుపాయాలను, వాటిని ఉపయోగించే విధానాన్ని ఆచరణలో చూపించారు. యూడీడీ, యూఎల్బీలు, ఆర్డీడీ, గ్రామ పంచాయతీలు, బీడబ్ల్యూజీలు పోర్టల్లో నమోదు చేసుకోవడం నుంచి దాన్ని ఉపయో గించడం ప్రారంభించే వరకు అన్ని దశలనూ వివరించారు. యూజర్ ఖాతా తెరవడం, దరఖా స్తుల సమర్పణ, పరిశీలన, వివరాల నమోదు, వ్యర్థాల నిర్వహణ కేంద్రాల నమోదు, జియో ట్యాగింగ్, తనిఖీలకు సంబంధించిన పనులు, వార్షిక రిటర్నులు, పెద్ద మొత్తంలో వ్యర్థాలు ఉ త్పత్తి చేసేవారి విస్తృత బాధ్యత (ఈబీడబ్ల్యూజీఆర్) కింద జారీ చేసే ధ్రువపత్రాలు, అప్పీళ్లు, ఫిర్యా దుల పరిష్కారం, పోర్టల్లోని ఇతర సంబంధిత సదుపాయాలను శిక్షణలో చూపించారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారు పోర్టల్లో తమ పనులను స్వయంగా పూర్తి చేసుకునేలా వారికి వర్తించే లాగిన్ విధానాలను, ప్రతి దశలో నిర్వర్తించాల్సిన బాధ్యతలను, తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. నిబంధనల అమలులో సమన్వయం, పర్యవేక్షణ, నిబంధనలను ఏ మేరకు పాటిస్తున్నారో నివేదించడం, కేంద్రీకృత ఆన్లైన్ పోర్టల్లో సంబంధిత సమాచారాన్ని నిర్వహించడం వంటి అంశాల్లో ఆయా శాఖలు, అధికారుల పాత్రను కూడా శిక్షణలో వివరించారు.

పశుగ్రాస భద్రత, పశుసంపద అభివృద్ధి, సుస్థిర గ్రామీణ జీవనోపాధులను పెంపొందించేందుకు వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలు

న్యూ ఢిల్లీ, నవంబర్ 6:వికసిత్ భారత్-రోజ్గార్, అజీవికా మిషన్ (గ్రామీణ్) హామీ: వీబీ?జీ రామ్ జీ?2025 పరిధిలో సమన్వయ విధానం ద్వారా పశుగ్రాస భద్రత, పచ్చిక బయళ్ల అభివృద్ధి, పశుసంపదకు అవసరమైన మౌలిక వసతులను బలోపేతం చేయడానికి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంయుక్త అడ్వయిజరీ జారీ అయింది. దీనిని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ గ్రామీణ అభివృద్ధి విభాగం (డీవోఆర్డీ), మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వశాఖ పరిధిలోని పశు సంవర్ధకం, పాడి పరిశ్రమల విభాగం (డీఏహెచ్డీ) సంయు క్తంగా జారీ చేశాయి.

పశుగ్రాసం కొరతను పరిష్కరి ంచడానికి, పశుసంపద సంబం ధిత మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, గ్రామీణ కుటుంబాలకు, ముఖ్యంగా పశు సంపద, పాడి కార్యకలాపాలపై ఆధారపడిన చిన్న, సన్నకారు రైతులు, భూమిలేని కుటుంబాల జీవనోపాధికి తోడ్పాటు ఇవ్వడానికి ఏకోన్ముఖ ప్రభుత్వ విధానాన్ని ఈ కార్యక్రమం అవలంబిస్తుంది. చట్టంలోని నిబంధనలు, ప్రణాళి కాపరమైన విధివిధానాలకు కట్టుబడి ఉంటూనే గ్రామీణ ఉ పాధిని, ఆస్తుల కల్పనను పశు సంవర్ధక రంగ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ లక్ష్యం.

వీబీ-జీ రామ్ జీ చట్టం 2026 జులై 1న అమల్లోకి వచ్చింది. ఇది ప్రతి గ్రామీణ కుటుంబానికి 125 రోజుల పాటు వేతనంతో కూడిన ఉపాధికి చట్టబద్ధమైన హామీ ఇస్తుంది. జీవనోపాధి సంబంధిత మౌలిక వసతులు, అత్యంత తీవ్రమైన వాతావరణ పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించడంతో సహా నాలుగు ప్రధానమైన రంగాల్లో పటిష్ఠమైన ఆస్తులను ఏర్పాటు చేయడంపై దృష్టి సారిస్తుంది. పశుగ్రాసం ఉ త్పత్తిని పెంచడానికి, సామూహిక పచ్చిక బయళ్లను అభివృద్ధి చేయడానికి, పశుసంవర్ధక రంగానికి అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయడానికి ఈ చట్టాన్ని సంయుక్త అడ్వయి జరీ ఉపయోగించుకుంటుంది.

పశుగ్రాసం, పశుసంవర్ధ కానికి సంబంధించిన మౌలికవసతులకు సంబంధించి అనుమతించదగిన 22 పనుల గుర్తింపు

వీబీ-జీ రామ్ జీ చట్టం ద్వారా గుర్తించిన అనుమతిం చదగిన 375 పనుల జాబితా నుంచి 22 సంబంధిత పనులను అడ్వయిజరీ గుర్తించింది. పశు గ్రాస సాగు, నిల్వ, పచ్చిక బయళ్ల అభివృద్ధి, పశువుల పాకలు, పాడి మౌలిక సదుపాయాలు, ఎ శువైద్య సదుపాయాలకు సంబం ధించినవి ఇందులో ఉన్నాయి.

పశువుల మేత లభ్యతను పెంచడానికి, పశు సంవర్ధక సంబంధిత మౌలిక వసతులను బలోపేతం చేయడం, సుస్థిరమైన పాడి ఆధారిత జీవనోపాధికి సహకారం అందించడమే ఈ కార్యక్రమాల ముఖ్యోద్దేశం. అనుమతించదగిన పనుల ఆమో దిత జాబితాకు అనుగుణంగా సంబంధిత చట్టం, నిబంధనలు, మార్గదర్శకాలకు లోబడి ఈ పనులన్నింటినీ చేపడతారు.

స్థానిక ప్రయోజనాలకు ప్రాధాన్యమిచ్చేలా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలు

వికేంద్రీకృతమైన, క్షేత్రస్థాయి నుంచి అమలు చేసే, పంచాయతీ రాజ్ సంస్థ (పీఆర్ఐ)- నేతృత్వ ప్రణాళికలకు ఈ అడ్వయిజరీ ప్రాధాన్యమిస్తుంది.

దీనిలో భాగంగా పశుగ్రాస అభివృద్ధిని, పశుసంవర్ధక రంగానికి అవసరమైన మౌలిక వనతులను వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక (వీజీపీపీ)ల్లో చేర్చడంతో పాటు గ్రామసభ ఆమోదించిన స్థానిక అభివృద్ధి ప్రాధాన్యాలకు అనుగు ణంగా సిద్ధం చేస్తారు.

స్థానిక అవసరాలు, ఆమో దించిన ప్రణాళికలు, వర్తించే మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్న చోట పశుగ్రాసం, పశు సంవర్ధక పనులపై చేసే వ్యయా న్ని మొత్తం కార్యక్రమ వ్యయంలో కనీసం 5 శాతానికి చేర్చేలా క్రమంగా పెంచడానికి కృషి చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచిస్తుంది.

పశుగ్రాసం, పశుసంవర్ధక సంబంధిత సౌకర్యాలకు అర్హులైన కుటుంబాలు, సమాజాలను గుర్తించడానికి అవసరాల ఆధార ంగా సమగ్రంగా లబ్ధి చేకూర్చే విధానాన్ని అనుసరించాలని కూడా సూచించింది. స్థానిక అవసరాలు, ప్రాధాన్యాలను బట్టి 30 శాతానికి పైగా జనాభా పశు సంపదపై ఆధారపడి ఉన్న గ్రామ పంచాయతీలతో సహా, పశు సంవర్ధక రంగంపై ఎక్కువగా ఆధారపడే ప్రాంతాలపై గ్రామ పంచాయతీలు ప్రత్యేక దృష్టి సారించవచ్చు.

జిల్లా, బ్లాక్ స్థాయుల్లో ప్రణాళికకు అవసరమైన మార్గ దర్శక పత్రాలుగా ఐసీఏఆర్-ఇండియన్ గ్రాస్ల్యాండ్ అండ్ ఫోడర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఐసీఏఆర్-ఐజీఎఫ్ఆర్ఐ) రాష్ట్రా ల వారీగా సిద్ధం చేసిన పశుగ్రాస వనరుల అభివృద్ధి ప్రణాళికలు పనిచేస్తాయి. అలాగే, వాతావరణ మార్పులను తట్టుకోగల చర్యలపై దృష్టి సారించాలని కూడా ఈ అడ్వయిజరీ సూచిస్తోంది. ఇందులో భాగంగా అనువైన పశు గ్రాస రకాలు, బహువార్షిక గడ్డి రకాలు, పంటలు?పశుసంపద సమీకృత విధానాలు తదితర చర్యలను అవసరమైన చోట, అనుమతించిన పనుల పరిధిలో చేపట్టాలని ప్రోత్సహిస్తోంది.

పశుగ్రాస భద్రత, పశు సంపదకు సంబంధించిన మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం గ్రామీణాభివృద్ధి, పశుసంవర్ధక, వ్యవసాయ శాఖలు, ఇతర సంబంధిత రంగాల మధ్య సమన్వయంతో రాష్ట్రస్థాయి సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఈ సూచనా పత్రం పిలుపునిస్తోంది.

ప్రణాళికల రూపకల్పనను మెరుగుపరచడం, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, స్థానిక అవసరాలకు అనుగుణంగా పెట్టుబడులు పెట్టడంతో పాటు పశుసంపద ఆధారిత జీవనో పాధులను సుస్థిరంగా కొనసాగేందుకు తోడ్పడటమే ఈ సమన్వయ విధానం లక్ష్యంగా నిర్దేశించుకుంది.

పశుగ్రాస అభివృద్ధి, పశు సంపదకు తోడ్పాటునిచ్చే అన్ని పనులు వీబీ?జీ రామ్ జీ చట్టం?2025లోని సంబంధిత నిబంధనలకు తప్పనిసరిగా పాటించాలని ఈ అడ్వయిజరీ మరోసారి స్పష్టం చేస్తోంది.

భీమేశ్వర స్వామి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్!

స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు

2027 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్ష



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 6:(నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయా నికి విచ్చేసిన ఆయనకు అధికారు లు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివా రిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.తదనంతరం 2027 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్స రంలో ప్రజలందరికీ సుఖసం తోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. భీమే శ్వర స్వామివారి ఆశీస్సులు ప్రజల ందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తూము మధు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దేశవ్యాప్త 'డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ప్రచార కార్యక్రమం-5'ను లాంఛనంగా ప్రారంభించనున్న డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూ ఢిల్లీ, నవంబర్ 6:దేశవ్యాప్త 'డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్' (డీఎల్‌సీ) ప్రచార కార్యక్రమం-5ను కేంద్ర సైన్స్-టెక్నాలజీ, భూ విజ్ఞా?నశాస్త్రాల శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), ప్రధాన మంత్రి కార్యాలయ శాఖ సహాయ మంత్రి, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్లు, అణు ఇంధనం, అంతరిక్షశాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ 2026 నవంబర్ 6న న్యూఢిల్లీ.. రైసినా రోడ్డులో గల నేషనల్ మీడియా సెంటర్లో లాంఛనంగా ప్రారంభిస్తారు.

దేశమంతటా 2,000కు పైగా నగరాలు, పట్టణాలను ఈ ప్రచార కార్యక్రమంలో చేరుస్తారు. 2026 నవంబర్ 30 వరకు నెల రోజుల పాటు కొనసాగనున్న ఈ ప్రచార కార్యక్రమాన్ని సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల శాఖ ఆధీనంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెన్షన్, పెన్షనర్స్ వెల్ఫేర్ (డీఓపీపీడబ్ల్యూ) ఏర్పాటు చేసింది. లైఫ్ సర్టిఫికెట్ల దాఖలు ప్రక్రియను మరింత మంది పింఛన్‌దారుల చెంతకు చేర్చడం, ఈ ప్రక్రియను మరింత అనుకూలమైందిగా తీర్చిదిద్దడం, మరింత అనుకూలమైందిగా ఉండేటట్లు చూడటం, ఇబ్బందులను తొలగించడం ఈ ప్రచార కార్యక్రమం లక్ష్యాలు. ఈ లక్ష్యాల సాధనకు డిజిటల్ సాంకేతికతను.. మరీ ముఖ్యంగా ముఖ గుర్తింపునకు జీవన్ ప్రమాణ్ యాప్‌ను ఉపయోగించుకుంటారు.

ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు (ఐపీపీబీ), భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ), ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతికత మంత్రిత్వ శాఖ (ఎమ్ఈఐటీవై), పింఛన్‌దారుల సంక్షేమ సంఘాల సహకారంతో నిర్వహిస్తారు. అలాగే కీలక మంత్రిత్వ శాఖలు, రక్షణ, రైల్వేలు, తపాలా, టెలికమ్యూనికేషన్స్ విభాగం సహా అనేక విభాగాలు, కార్మికుల భవిష్య నిధి సంస్థతో పాటు రాష్ట్ర ప్రభుత్వాల సహకారాన్ని కూడా తీసుకుంటారు.

ఎనభై ఏళ్లు, అంతకు పైబడిన వయస్సు కల సూపర్-సీనియర్ పింఛన్‌దారులు, మహిళా పింఛన్‌దారులతో పాటు ఆరోగ్యం పరంగా నమస్యలను ఎదుర్కొంటున్న పింఛన్‌దారుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటారు.

వయస్సు వల్ల గాని, అశక్తత వల్ల గాని ప్రచార కార్యక్రమ నిర్వహణ స్థానాలకు చేరుకోలేకపోయే పింఛన్‌దారులను దృష్టిలో పెట్టుకొని వారి కోసం వారి ఇంటి వద్దే సేవలను అందజేయనున్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభించే వేళ, డాక్టర్ జితేంద్ర సింగ్ 'దేశవ్యాప్త డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ప్రచార కార్యక్రమం-4.0' కాలంలో సాధించిన ప్రగతి, అమలుచేసిన కార్యక్రమాలను వివరించే ఒక సంకలన గ్రంథాన్ని, ఒక కాఫీ టేబుల్ ఈ-బుక్‌ను ఆవిష్కరిస్తారు.

ఈ ప్రచార కార్యక్రమంలో పాలుపంచుకునే మంత్రిత్వ శాఖలు, విభాగాలు, బ్యాంకులు, ఇతర ఆసక్తిదారు సంస్థల సీనియర్ అధికారులకు తోడు పెన్షనర్ల అసోసియేషన్ల ప్రతినిధులు కూడా ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారని భావిస్తున్నారు.

కీలక ఖనిజ బ్లాకుల తొమ్మిదో విడత వేలం... అన్వేషణ లైసెన్సు మూడో విడత వేలం ప్రారంభించిన గనుల మంత్రిత్వశాఖ

న్యూఢిల్లీ, నవంబర్ 6:కీలకమైన, వ్యూహాత్మక ఖనిజ బ్లాకుల ఇ-వేలానికి సంబంధించిన తొమ్మిదో విడత వేలం ప్రక్రియను, అన్వేషణ లైసెన్స్ బ్లాకుల కేటాయింపు కోసం మూడో విడత వేలాన్నీ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ఈ రోజు అధికారికంగా ప్రారంభించారు. గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి శ్రీ సతీష్ చంద్ర దూబే సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ ఉన్నతాధికారులు, వివిధ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రముఖులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఖనిజ (వేలం) నిబంధనల ప్రకారం మొత్తం 20 కీలక, వ్యూహాత్మక ఖనిజ బ్లాకులను ఈ తొమ్మిదో విడతలో వేలానికి ఉంచారు. అంతకుముందు జరిగిన ఎనిమిది విడతల్లో... మొత్తం 100 విభిన్నమైన కీలక, వ్యూహాత్మక ఖనిజ బ్లాకులను వేలం వేయగా, అందులో 64 బ్లాకులు విజయవంతంగా అమ్ముడయ్యాయి ఈ వేలం ప్రక్రియలో ఇప్పటివరకు 64 శాతం విజయాల రేటు నమోదైంది.

అమ్మకానికి ఉంచిన బ్లాకుల్లో వివిధ రకాల వ్యూహాత్మకంగా కీలకమైన ఖనిజాల పోర్ట్‌ఫోలియో ఉంది. పరిశుద్ధ ఇంధన సాంకేతికతలు, ఎలక్ట్రిక్ మొబిలిటీ, అధునాతన తయారీ, ఎరువులు, రక్షణ, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఇతర వ్యూహాత్మక రంగాలకు ఇవి కీలకమైనవి. తద్వారా ఇవి భారత ఖనిజ భద్రతను బలోపేతం చేయడంతో పాటు దేశ ఇంధన పరివర్తనకూ మద్దతునిస్తాయి.

ఖనిజ బ్లాకు వేలం తొమ్మిదో విడతతో పాటు, అన్వేషణ లైసెన్స్ (ఈఎల్) మంజూరు కోసం మూడో విడత వేలాన్నీ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. ఎంఎండీఆర్ చట్టంలోని సెక్షన్ 10బీఏ ద్వారా ప్రవేశపెట్టిన అన్వేషణ లైసెన్సులు... చట్టంలోని ఏడో షెడ్యూల్‌లో పేర్కొన్న 29 కీలకమైన, భూమి లోతైన పొరల్లో గల ఖనిజాల అన్వేషణలో ప్రైవేట్ పెట్టుబడులను అనుమతిస్తాయి. తద్వారా మైనింగ్ ప్రారంభం కాకముందే ప్రైవేట్ పరిశ్రమకు అన్వేషణ అవకాశాలను అందుబాటులో ఉంచుతాయి. ఇప్పటికే, రెండు విడతల్లో 11 ఈఎల్ బ్లాకుల వేలం విజయవంతంగా పూర్తయింది.

మైనింగ్ రంగంలో పెట్టుబడిదారుల నమ్మకాన్ని, సులభతర వాణిజ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం అనేక కీలక సంస్కరణలను ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా, 16 అక్టోబర్ 2026న 'ఖనిజ (వేలం) మూడో నవరణ నిబంధనలు-2026' ను కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. ఈ నూతన నిబంధనల ప్రకారం, 'పార్ట్-డి' ఖనిజాల కోసం జరిగే రెండో విడత వేలానికి అవసరమైన సాంకేతిక అర్హత పొందిన బిడ్డర్ల కనీస సంఖ్యను మూడు నుంచి రెండుకు తగ్గించారు. గతంలో ఖనిజ బ్లాకులు అమ్ముడవకపోవడానికి గల ప్రధాన సమస్యను పరిష్కరిస్తూ... ప్రస్తుత రెండు విడతల టెండర్ పత్రాల్లోనే ఈ మార్పును చేర్చారు. ఇకపై గనుల కేటాయింపునకు సంబంధించిన అంగీకార పత్రాలను 'యూనిఫైడ్ మైనింగ్ పోర్టల్' ద్వారా స్వయంచాలకంగా జారీ చేయనున్నారు. 'ఖనిజ (వేలం) రెండో నవరణ నిబంధనలు-2025', 'ఇన్సూరెన్స్ ష్యూరిటీ బాండ్స్' వంటి మునుపటి సంస్కరణల విజయాల ఆధారంగా ఈ నరికొత్త మార్పులను ప్రవేశపెట్టారు.

ఈ రెండు వేలం ప్రక్రియలకు సంబంధించిన టెండర్ పత్రాల విక్రయం ఈ రోజు నుంచి ప్రారంభమైంది. ఈ టెండర్ పత్రాలను కొనుగోలు చేయడానికి 2027 జనవరి 1వ తేదీ (భారత కాలమానం ప్రకారం సాయంత్రం 17:00 గంటల వరకు) గడువునిచ్చారు. టెక్నికల్ బిడ్, ప్రాథమిక ధర ఆఫర్‌లతో కూడిన బిడ్లను సమర్పించడానికి 2027 జనవరి 7వ తేదీ (భారత కాలమానం ప్రకారం సాయంత్రం 17:00 గంటల వరకు) గడువునిచ్చారు.

ఈ ప్రక్రియలో కాంపోజిట్ లైసెన్స్, మైనింగ్ లీజుకు సంబంధించిన కీలక ఖనిజ బ్లాకులను పారదర్శకమైన రెండు దశల ఆన్‌లైన్ 'అసెండింగ్ ఫార్వర్డ్ వేలం' విధానంలో కేటాయిస్తారు. ఇందులో ప్రభుత్వానికి అత్యధిక ఆదాయ వాటాను ఆఫర్ చేసిన బిడ్డర్ విజేతగా నిలుస్తారు. మరోవైపు, అన్వేషణ లైసెన్స్ బ్లాకులను పారదర్శకమైన రెండు దశల ఆన్‌లైన్ 'డిసెండింగ్ రివర్స్ వేలం' విధానంలో కేటాయిస్తారు. ఇందులో భవిష్యత్తులో గనులు తవ్వే లీజుదారుల ఆదాయ వాటా నుంచి అత్యంత తక్కువ శాతం వాటాను కోరిన బిడ్డర్ విజేతగా నిలుస్తారు. ఈ వేలానికి సంబంధించిన పూర్తి వివరాలు, టెండర్ పత్రాలు 'ఎంఎస్‌టీసీ ఇ-వేలం' అధికారిక ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులో ఉంచారు.ఈ సరికొత్త వేలం ప్రక్రియలు, చరిత్రాత్మక సంస్కరణల ద్వారా... దేశంలో కీలకమైన, వ్యూహాత్మక ఖనిజాల దేశీయ లభ్యతను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తన ప్రయత్నాలను మరింత ముమ్మరం చేస్తోంది. ఈ చర్యల ద్వారా ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు... ఖనిజాల అన్వేషణను, బాధ్యతాయుతమైన మైనింగ్‌ను విస్తృతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా దేశంలో అత్యంత నమర్థవైన, స్వయంనమృద్ధి గల, ప్రపంచంతో పోటీ పడగల ఒక పటిష్ఠ ఖనిజ వ్యవస్థను నిర్మించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేస్తోంది.

కామారెడ్డి జిల్లాలో విషాదం.. కుంటలో పడి తండ్రి, కూతురు మృతి



కామారెడ్డి, నవంబర్ 6:(నేటినిజం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు కుంటలో పడి తండ్రి, కూతురు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. కామారెడ్డి మండలం లింగాయపల్లి గ్రామంలోని గోరిగోని కుంటలో ప్రమాదవశాత్తు పడి అదే గ్రామానికి చెందిన సోమిశెట్టి రజిత (35), కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని టేక్రియాల్ కు చెందిన సుంకరి పెద్ద నర్సింలు (65) లు మృతి చెందారు.

మృతురాలు రజిత భర్త అనారోగ్యంతో ఉండడంతో తండ్రి పెద్ద నర్సింలు కూతురు వద్దకు వచ్చాడు. నిన్న సాయంత్రం సమయంలో కుంట వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కుంటలో పడి తండ్రి, కూతురు మృతి చెందారు. మృతురాలికి భర్త, ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఆసియా పారా గేమ్స్‌లో భారత్ గెలిచిన పతకాలు 14 నుంచి 114కు చేరిక.. ఈ అసాధారణ ప్రగతిని ప్రస్తావించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 6:ఆసియా పారా గేమ్స్‌లో భారత్ గెలిచిన పతకాల సంఖ్య 14 నుంచి 114కు చేరుకోవడంలోని అసాధారణ వృద్ధిని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ విజయం దేశ క్రీడాకారుల అపార సామర్థ్యాలకు, ప్రతిభకు అద్దం పడుతోందని ఆయన అన్నారు.భారతీయ క్రీడాకారులు 30 స్వర్ణ పతకాలను చేజిక్కించుకున్నారని, అయిదు ప్రపంచ రికార్డులతో పాటు తొమ్మిది ఆసియా రికార్డులను నెలకొల్పారని, అంతేకాకుండా నాలుగు పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కించుకున్నారని ప్రధానమంత్రి వివరించారు.

ండు కీలక విజయాలను గురించి శ్రీ మోదీ తెలియజేస్తూ, ఆసియా పారా గేమ్స్‌లో మొదటిసారి పాల్గొన్న 61 మంది క్రీడాకారులలో 36 మంది పతకాలు గెలుచుకువచ్చారన్నారు. 56 మంది మహిళా క్రీడాకారులలో 34 మంది పతకాలను సాధించారని ఆయన వెల్లడించారు.

రైల్వే మంత్రిత్వశాఖకు పీఎం సూర్యఘర్ ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేసిన ఉపరాష్ట్రపతి

న్యూ ఢిల్లీ, నవంబర్ 6:న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న పునరుత్పాదక ఇంధన నదస్సు, ఎక్స్‌పో?2026 కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మక పీఎం సూర్యఘర్ ఎక్సలెన్స్ పురస్కారాన్ని రైల్వే మంత్రిత్వశాఖకు భారత ఉపరాష్ట్రపతి శ్రీ సీపీ రాధాకృష్ణన్ ప్రదానం చేశారు.

ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా "కేంద్ర మంత్రిత్వ శాఖలు/విభాగాల్లో అత్యధిక భవనాలకు సౌర విద్యుదీకరణ" విభాగంలో ఈ మంత్రిత్వశాఖ అగ్రస్థానంలో నిలిచింది. తద్వారా ప్రభుత్వ రంగ సంస్థల్లో పునరుత్పాదక ఇంధన వినియోగానికి నంబంధించి జాతీయ స్థాయిలో స్ఫూర్తిదాయకమైన ప్రమాణాన్ని నెలకొల్పింది.

దేశవ్యాప్తంగా రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్‌కు అనువుగా ఉన్న 15,868 భవనాలను రైల్వే మంత్రిత్వశాఖ గుర్తించింది. ఇప్పటి వరకు 12,495 భవనాల్లో రూఫ్‌టాప్ సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. ఇది గుర్తించిన భవనాల సంఖ్యలో 79 శాతంగా ఉంది. నిర్దేశించుకున్న 424 మెగావాట్ల లక్ష్యానికి గాను ఇప్పటికే 351 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని మంత్రిత్వశాఖ ప్రారంభించింది.

జాతీయ స్థాయిలో 77 కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో 39,135 భవనాలను గుర్తించారు. వాటిలో 25,984 భవనాలకు సౌర విద్యుద్దీకరణ పూర్తయింది. ఇది గుర్తించిన భవనాల సంఖ్యలో 66 శాతంగా ఉంది. జాతీయ స్థాయిలో సాధించిన ఈ విజయానికి రైల్వే మంత్రిత్వ శాఖ గణనీయమైన స్థాయిలో నహకారం అందించింది.

గుర్తించిన వాటిలో మిగిలిన భవనాలకు సైతం 2027 మార్చి నాటికి సౌర విద్యుత్ శక్తిని ఏర్పాటు చేయడానికి రైల్వే మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉంది. భారతదేశానికి పర్యావరణహితమైన, ఇంధన సామర్థ్యం ఉన్న, సుస్థిరమైన భవిష్యత్తును అందించడంలో తన అంకితభావాన్ని పునరుద్ఘాటించింది.

సాగునీరు అందించాలని బీఆర్ఎస్ రాస్తారోకో

ఆదిలాబాద్, నవంబర్ 6: కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ కింద వరి పంట పొలాలకు సరిపడా సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఖానాపూర్ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి భూక్య జాన్సన్ నాయక్ సూచనతో మండల పార్టీ అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సుల్వ జనార్దన్ ఆధ్వర్యంలో పలుపురు సర్పంచులు, పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళనకు దిగారు. ఎడమ ప్రధాన కాలువ కింద సాగు చేస్తున్న వరి పంటలకు అవసరమైన నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై గుర్రం ఉదయ్ కిరణ్ పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. ఆందోళనకారులతో మాట్లాడి సమస్యను వివరించడంతో వారు రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, నాయకులు సుత్తారి సుమలత వినయ్, పేరం శ్రీనివాస్, ఫజల్ ఖాన్, బి.రాములు నాయక్, శ్రీనివాస్ గౌడ్, యాదగిరి అభిలాష్, శ్రీనివాస్ రెడ్డి, జాడి గంగాధర్, భరత్ కుమార్, రాకేష్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోవాలో 2026 నవంబర్ 5, 6 తేదీల్లో గనుల తవ్వకం శాఖ మంత్రుల 4వ సమావేశం

న్యూ ఢిల్లీ, నవంబర్ 6:గనుల తవ్వకం శాఖ మంత్రుల 4వ సమావేశాన్ని కేంద్ర ప్రభుత్వం 2026 నవంబర్ 5వ, 6వ తేదీల్లో గోవాలో నిర్వహిస్తోంది. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల గనుల తవ్వకం శాఖ మంత్రులతో పాటు, కేంద్ర ప్రభుత్వం - రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సీనియర్ అధికారులు కూడా పాల్గొంటున్నారు.

రెండు రోజుల ఈ సమావేశంలో గనుల తవ్వకాల రంగానికి చెందిన వివిధ విషయాలపై రాష్ట్రాల గని తవ్వకం శాఖ మంత్రులతో పాటు సీనియర్ అధికారులు చర్చించడమే కాకుండా, తమ తమ ఆలోచనలను పరస్పరం తెలియజేసుకుంటున్నారు.

ఈ రంగం పురోగతి, ఈ రంగంలో ఉన్న అవకాశాలు, సవాళ్లపై సమావేశంలో చర్చిస్తున్నారు. దీంతో పాటు రాష్ట్రాలకు వాటి అనుభవాలను, అవి అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను, అత్యుత్తమ పద్ధతులను తెలియజేయవలసిందిగా కూడా ప్రోత్సహిస్తున్నారు.

వివిధ రాష్ట్రాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాలుపంచుకొంటున్న నేపథ్యంలో, వివిధ రాష్ట్రాలు పరస్పర సహకారాన్ని పెంపొందింపచేసుకోవడానికి, భారతదేశ గని తవ్వకాల రంగంలో ముందు ముందు అభివృద్ధి, పరిణామక్రమంపై చర్చోపచర్చలను చేపట్టడానికి వీలు కలుగుతోంది.దేశంలో గని తవ్వకాల రంగాన్ని ఉమ్మడి ప్రాతిపదికన అభివృద్ధి పథంలో పయనించేటట్లుగా ప్రోత్సహించడంలోను, 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు నడుం బిగించడంలో ఈ రంగం తోడ్పాటును నిర్ధరించడంలోను రాష్ట్ర ప్రభుత్వాలతో గనుల మంత్రిత్వ శాఖ కలసికట్టుగా నిరంతర అనుబంధాన్ని ఏర్పరుచుకొని, తన వంతు తోడ్పాటును తవ్వక అందిస్తుండటాన్ని ఈ సమావేశం సూచిస్తున్నది.

టీటీడీ సాధికారిక మండలి ఛైర్మనుగా ముద్దాడ రవిచంద్ర ప్రమాణం



తిరుపతి, నవంబర్ 6: టీటీడీ సాధికారిక మండలి ఛైర్మన్ గా టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి వద్ద జరిగిన కార్యక్రమంలో అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి ఆయనతో ప్రమాణం చేయించారు.

అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు ఛైర్మన్‌కు వేదాశీర్వచనం అందించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ముద్దాడ రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ, దేవుని సేవ చేసేందుకు ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం టీటీడీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత నమర్థవంతంగా, మెరుగైన రీతిలో కొనసాగించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు తమ మనసును పూర్తిగా స్వామివారిపై లగ్నం చేసేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను టీటీడీ కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. భక్తులకు అన్ని విధాలా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు టీటీడీ నిర్వహిస్తున్న ఇతర 64 ఆలయాల్లోనూ భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జేఈవో ప్రభల గోపీనాథ్, సీవీఎస్వో మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్ పాల్గొన్నారు. అక్టోబర్ 31న టీటీడీ పాలక మండలి పదవికాలం ముగియడంతో దాని స్థానంలో ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో అథారిటీ కమిటీని ఏర్పాటు చేసింది.

ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక గుర్తింపు

దండారి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ సోయం బాపూరావు
ప్రాచీన కళలను భావితరాలకు అందించాలి
ప్రతి దండారి బృందానికి షెడ్డు నిర్మాణానికి కృషి చేస్తాం: సోయం బాపూరావు



ఆదిలాబాద్, నవంబర్ 6: ఆదివాసీల సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయ పండుగలకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రాచీన కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు అన్నారు. ఆదివాసీలు అత్యంత వైభవంగా జరుపుకునే దండారి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాత్నాల మండలం జామిని గ్రామంలో ఆటపాటలతో దండారి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సోయం బాపూరావు, తొమ్మిది తెగల ఆదివాసీ జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ దొర పాల్గొనగా గ్రామస్తులు సంప్రదాయ గుస్సాడీ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళాకారులు సంప్రదాయ వేషధారణలో చేసిన గుస్సాడీ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా సోయం బాపూరావు మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు తమ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపునిస్తాయని పేర్కొన్నారు. ప్రాచీన కళలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి దండారి బృందానికి షెడ్డు నిర్మించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది తెగల ఆదివాసీ జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ దొర, అడప కోశేరావు, తానాజీ, పురుషోత్తం, మోహన్ రావు, కనక తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.



మహిళల నేతృత్వంలోని ఎంఎస్ఎంఈలకు మద్దతిచ్చేందుకు ఎస్ఆర్ఐ నిధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ



న్యూ ఢిల్లీ, నవంబర్ 6:మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే యశస్విని ప్రచార కార్యక్రమంలో భాగంగా మహిళల నేతృత్వంలోని ఎంఎస్ఎంఈలకు మద్దతిచ్చేందుకు ఆత్మనిర్భర్ భారత్ (ఎస్ఆర్ఐ) నిధిపై అవగాహన కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ 2026 నవంబర్ 4న న్యూఢిల్లీలోని కర్తవ్య భవన్-3లో నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఎంఎస్ఎంఈ శాఖ కార్యదర్శి శ్రీ భరత్ ఖేరా అధ్యక్షత వహించారు.

ఈ సదస్సులో దేశవ్యాప్తంగా 60 మందికి పైగా మహిళా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. వీరితో పాటు ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, వరిశ్రమల సంఘాల ప్రతినిధులు, ఎన్ఎస్ఐసీ వెంచర్ క్యాపిటల్ ఫండ్ లిమిటెడ్ (ఎన్వీసీఎఫ్ఎల్), ఎస్బీఐ వెంచర్స్ లిమిటెడ్ (ఎస్వీఎల్), ఎస్ఆర్ఐ నిధి కింద ఉన్న అనుబంధ నిధులు, నీతి ఆయోగ్‌కు చెందిన మహిళా పారిశ్రామికవేత్తల వేదిక(డబ్ల్యూఈపీ), అటల్ ఇంక్యుబేషన్ సెంటర్-అలీప్ మహిళా పారిశ్రామికవేత్తల కేంద్రం ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి, అభివృద్ధి కమిషనర్ డాక్టర్ రజనీష్ ఎస్ఆర్ఐ నిధి ప్రస్థానాన్ని వివరించారు. సంప్రదాయ రుణాలకే పరిమితం కాకుండా, ఎంఎన్ఎంఈలకు ఈక్విటీ పెట్టుబడి రూపంలో మద్దతు అందించాలనే ఉద్దేశంతో ఈ నిధిని రూపొందించినట్లు తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ.10,000 కోట్ల నిధుల కేటాయింపునకు కట్టుబడి ఉండగా, ప్రైవేటు పెట్టుబడిదారులు అంతకు నాలుగు రెట్లు పెట్టుబడులు సమకూరుస్తారని అంచనా వేసినట్లు వివరించారు. ఎస్ఆర్ఐ నిధి ద్వారా పెట్టుబడులు పొందిన పలు సంస్థల టర్నోవర్ కేవలం రెండు నుంచి మూడేళ్ల వ్యవధిలోనే మూడు నుంచి నాలుగు రెట్లు పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఆ సంస్థలు ప్రైవేటు వనరుల నుంచి మరిన్ని పెట్టుబడులను కూడా సమీకరించుకున్నాయని తెలిపారు. ఈ ఫండ్ గురించి తమ సభ్యులకు తెలియజేయాలని కార్యక్రమంలో పాల్గొన్న వరిశ్రమల సంఘాల ప్రతినిధులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రారంభోపన్యాసంలో ఎంఎస్ఎంఈ శాఖ కార్యదర్శి శ్రీ భరత్ ఖేరా మాట్లాడుతూ.. 2026 అక్టోబర్ 30 నాటికి ఉద్యమ్, ఉద్యమ్ అసిస్ట్ వేదికల్లో నమోదు అయిన వారి సంఖ్య 10 కోట్లు దాటిందని తెలిపారు. దీనివల్ల సంస్థలను అధికారిక వ్యవస్థలోకి తీసుకురావడంలో ఉన్న అంతరం తొలగిందని పేర్కొన్నారు. ఈ నమోదుల్లో మహిళల యాజమాన్యంలోని సంస్థలు 37.6 శాతం ఉన్నాయని, ఈ వాటాను 50 శాతానికి పెంచే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సంస్థల అధికారిక నమోదు ప్రక్రియ పూర్తవుతున్న నేపథ్యంలో, ఎంఎస్ఎంఈలు మరింత విస్తరించేలా సహకరించాల్సిన బాధ్యత మంత్రిత్వ శాఖపై పెరిగిందని, ఇందుకు వృద్ధి మూలధనం అత్యంత కీలకమని ఆయన అన్నారు.

ఎస్ఆర్ఐ నిధి కింద రూ.10,000 కోట్ల నిధిలో ఇప్పటివరకు రూ.8,305 కోట్ల నిధుల సమీకరణ జరిగిందని, ప్రైవేటు వెంచర్ క్యాపిటల్, ప్రైవేటు ఈక్విటీ ఫండ్ల ద్వారా దాదాపు రూ.48,000 కోట్ల పెట్టుబడులు సమీకరించినట్లు శ్రీ ఖేరా వివరించారు. ఈ ఫండ్ పరిధిలో 72 డాటర్ ఫండ్స్ ఎంపానెల్ అయ్యాయని తెలిపారు. ఇప్పటికే 824 ఎంఎన్ఎంఈల్లో రూ.21,330 కోట్ల పెట్టుబడులు పెట్టగా, వాటిలో సుమారు 74 శాతం సూక్ష్మ సంస్థలేనని పేర్కొన్నారు. మద్దతు పొందిన సంస్థల్లో 77 పెద్ద కేటగిరీకి ఎదగగా, ఆరు సంస్థలు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదయ్యాయని, 32 సంస్థల్లో లాభాలతో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. డాటర్ ఫండ్స్ వాణిజ్యపరమైన ప్రాతిపదికన పెట్టుబడి నిర్ణయాలు తీసుకుంటాయని ఆయన వివరించారు. సంస్థల సాధ్యాసాధ్యాలు, గత మూడేళ్ల వృద్ధి ధోరణి, సానుకూల నగదు ప్రవాహాలు కలిగిన వ్యాపార ప్రణాళికలను వరిశీలించి పెట్టుబడులు పెడతాయని తెలిపారు. ఈ ఫండ్ల రోజువారీ కార్యకలాపాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకోదని, వాటి పెట్టుబడి నిర్ణయాల్లో ఎలాంటి పాత్ర పోషించదని స్పష్టం చేశారు.

రుణాలు, ఈక్విటీ పెట్టుబడులు రెండూ సమాంతరంగా ఉండాలని కార్యదర్శి తెలిపారు. 2014లో సుమారు రూ.10 లక్షల కోట్లుగా ఉన్న ఎంఎస్ఎంఈ రుణ బకాయిలు ప్రస్తుతం రూ.40 లక్షల కోట్లకు పైగా పెరిగాయని చెప్పారు. అదే సమయంలో ఎంఎన్ఎంఈ రంగంలో నిరర్థక ఆస్తులు (ఎన్పీఏలు) సుమారు 3.5 శాతానికి తగ్గాయని పేర్కొన్నారు. సూక్ష్మ సంస్థల కోసం కేంద్ర బడ్జెట్ 2026?27లో ఎస్ఆర్ఐ ఫండ్‌కు అదనంగా రూ.2,000 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. చిన్న, మధ్యతరహా సంస్థల్లో నేరుగా పెట్టుబడులు పెట్టేందుకు కొత్తగా ప్రారంభించిన రూ.10,000 కోట్ల ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్ గురించి కూడా ఆయన ప్రస్తావించారు. పారిశ్రామికవేత్తలు సరైన ఆర్థిక రికార్డులను నిర్వహించాలని, తమ వ్యాపారానికి తగిన చట్టపరమైన సంస్థాగత నిర్మాణాన్ని ఎంచుకోవాలని సూచించారు. సంస్థలో ఈక్విటీ పెట్టుబడులను సమీకరించడం వల్ల రుణ సదుపాయాలు పొందే అవకాశాలు కూడా మెరుగుపడతాయని తెలిపారు.

'మహిళల నేతృత్వంలోని ఎంఎన్ఎంఈల వృద్ధి ప్రస్థానం-వృద్ధి మూలధనం ఎందుకు అవసరం?' అనే అంశంపై జరిగిన మొదటి సమావేశంలో పరిశ్రమల సంఘాల ప్రతినిధులు మహిళా పారిశ్రామికవేత్తలతో కలిసి పనిచేసిన తమ అనుభవాలను పంచుకున్నారు. ప్రారంభ దశలో ఉన్న మహిళల నేతృత్వంలోని అనేక సంస్థలకు చిన్న మొత్తాల్లో పెట్టుబడులు, రెండో, మూడో శ్రేణి నగరాల్లో పెట్టుబడులకు సిద్ధం చేసే కార్యక్రమాలు, అకౌంటింగ్, వ్యాపార విలువ నిర్ధారణలో సహకారం అవసరమని వారు పేర్కొన్నారు. తాకట్టు పెట్టేందుకు ఆస్తులు లేదా సుదీర్ఘ ఆర్థిక లావాదేవీల రికార్డులు లేని మహిళా పారిశ్రామికవేత్తలకు అనువైన వెసులుబాటు కల్పించాల్సిన అవసరాన్ని కూడా వివరించారు. ప్రభుత్వ ఈ-మార్కెట్‌ప్లేస్ (జీఈఎం), ఓఎన్డీసీ, ఎగుమతుల ద్వారా మార్కెట్ అవకాశాలను కల్పించడంతో పెట్టుబడులను అనుసంధానించాలని సూచించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించడం కూడా ముఖ్యమని చెప్పారు.

'ఎస్ఆర్ఐ ఫండ్ స్వరూపం, డాటర్ ఫండ్స్ పాత్ర' అనే అంశంపై జరిగిన రెండో సమావేశంలో ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ అదనపు అభివృద్ధి కమిషనర్ శ్రీ ప్రవీణ్ కుమార్ ఈ ఫండ్ నిర్మాణాన్ని వివరించారు. మదర్ ఫండ్ నేరుగా కాకుండా డాటర్ ఫండ్స్ ద్వారా మాత్రమే పెట్టుబడులు పెడుతుందని, డాటర్ ఫండ్స్ ఎంఎన్ఎంఈల్లో పెట్టుబడులు పెడతాయని తెలిపారు. ఎన్ఎస్ఐసీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సుభ్రాన్షు శేఖర్ ఆచార్య ఎంఎస్ఎంఈ వ్యవస్థలోని లోటుపాట్లను వివరించడంతో పాటు, ఈక్విటీ నిధుల సమీకరణ వల్ల కలిగే ప్రయోజనాలను పారిశ్రామికవేత్తలకు తెలియజేశారు. ఎస్ఆర్ఐ నిధి పెట్టుబడి నిర్వాహక సంస్థ అయిన ఎస్బీఐ వెంచర్స్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ శ్రీ ప్రేమ్ ప్రభాకర్ మాట్లాడుతూ.. వృద్ధి చెందుతున్న సంస్థలకు ఈక్విటీ పెట్టుబడులు వ్యూహాత్మకంగా ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఎందుకంటే దీనికి పూచీకత్తు అవసరం లేదని, పెట్టుబడిదారులు సంబంధిత రంగంలో ప్రత్యేక మార్గదర్శకత్వం, నిరంతర సహకారం అందిస్తారని వివరించారు. డాటర్ ఫండ్స్ ప్రతినిధులు పెట్టుబడులకు సంబంధించిన ప్రమాణాలను వివరించారు. బలమైన మార్కెట్, సమర్థవంతమైన బృందం, విస్తరించగల వ్యాపార నమూనా, ఆడిట్ చేసిన ఆర్థిక నివేదికలు, ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వంటి తగిన సంస్థాగత నిర్మాణంతో కూడిన పాలనా సంసిద్ధత, పెట్టుబడి మొత్తాన్ని వినియోగించే విధానంపై స్పష్టత వంటి అంశాలను వరిశీలిస్తామని తెలిపారు. పెట్టుబడుల కోసం దరఖాస్తుల వరిశీలన నుంచి సమగ్ర తనిఖీ, పత్రాల సమర్పణ వరకు అనుసరించాల్సిన సాధారణ దశలపై పారిశ్రామికవేత్తలకు సూచనలు ఇచ్చారు.

వ్యవస్థాగత భాగస్వాముల ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు అందుబాటులో ఉన్న సహకారంపై మూడో సమావేశం దృష్టి సారించింది. అటల్ ఇంక్యుబేషన్ సెంటర్-అలీప్ మహిళా పారిశ్రామికవేత్తల కేంద్రం, నీతి ఆయోగ్‌కు చెందిన మహిళా పారిశ్రామిక వేత్తల వేదిక(డబ్ల్యూఈపీ) ప్రతినిధులు మహిళా పారిశ్రామికవేత్తలకు అందించే వివిధ సేవలను వివరించారు. వీటిలో ఇంక్యుబేషన్, మార్గదర్శకత్వం, మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వ పథకాల సమాచారాన్ని పొందడం, నిబంధనల అమలుకు సంబంధించిన సహకారం ఉన్నాయి. ఈ వర్క్‌షాప్ రూపకల్పన, ప్రణాళిక, నిర్వహణకు సంబంధించిన సాంకేతిక సహకారాన్ని వ్యవస్థాగత భాగస్వామి మైక్రోసేవ్ కన్సల్టింగ్ (ఎంఎన్సీ) అందించింది.

చివరి సమావేశంలో నిర్వహించిన ప్రశ్నోత్తర కార్యక్రమం పరస్పర చర్చకు వేదికగా నిలిచింది. ఇందులో పాల్గొన్నవారు డాటర్ ఫండ్స్‌ను ఎలా సంప్రదించాలి, వ్యక్తిగత యాజమాన్య సంస్థలకు పెట్టుబడులు పొందేందుకు అవసరమైన సంసిద్ధత, రంగాలవారీగా ప్రత్యేకంగా పనిచేసే ఫండ్స్, సాంకేతికత, మౌలిక సదుపాయాల సహకారం వంటి అంశాలను ప్రస్తావించారు.



ఆధార్ ఆఫ్‌లైన్ ధ్రువీకరణ వ్యవస్థ విస్తరణ: 300 ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ సీకింగ్ ఎంటిటీ (ఓవీఎస్ఈ)లను భాగస్వాములుగా చేర్చుకున్న యూఐడీఏఐ

న్యూ ఢిల్లీ, నవంబర్ 6:జనవరిలో ఆధార్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చినప్పటి నుంచి, ప్రజల్లో దాని వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, యూఐడీఏఐ మరో కీలక ముందడుగు వేసింది. ఆఫ్‌లైన్ ధ్రువీకరణ కోరే 330 సంస్థలను (ఓవీఎస్ఈలు) భాగస్వాములుగా చేర్చుకుంది.

హోటళ్లు, ఆతిథ్య రంగం, ఆరోగ్య సంరక్షణ, విద్య, కార్యక్రమాల నిర్వహణ, గిగ్ ఎకానమీ, వినియోగదారులకు నేరుగా సేవలందించే సంస్థలు సహా వివిధ రంగాల్లో ఆధార్ ఆధారిత ఆఫ్‌లైన్ ధ్రువీకరణ వినియోగాన్ని విస్తరించే దిశగా ఇది కీలక చర్య.

ఈ సంస్థలను ఆఫ్‌లైన్ ధ్రువీకరణ భాగస్వాములుగా చేర్చుకోవడం ద్వారా, ఆధార్ ఆధారిత డిజిటల్ ధ్రువీకరణ వ్యవస్థల పట్ల పెరుగుతున్న విశ్వాసం ప్రతిబింబిస్తోంది. ఈ వ్యవస్థలు వ్యక్తిగత గోప్యతకు ప్రాధాన్యమిస్తూ, వినియోగదారులకు తమ సమాచారంపై నియంత్రణ కల్పించడంతో పాటు, సులభంగా సేవలను పొందే అవకాశం కల్పిస్తాయి. అదే సమయంలో, డిజిటల్ వ్యక్తిగత డేటా పరిరక్షణ (డీపిడీపీ) చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా అవసరమైన సమాచారాన్ని మాత్రమే సేకరించే విధానాన్ని అనుసరిస్తాయి.

అవసరమైన సేవలను ప్రజల స్మార్ట్‌ఫోన్లలోనే అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఆఫ్‌లైన్ ధ్రువీకరణకు సంబంధించిన సంస్థాగత వ్యవస్థను విస్తరించడం ద్వారా యూఐడీఏఐ ప్రజలతో పాటు సంస్థలకు కూడా డిజిటల్ గుర్తింపు సేవలను మరింత సులభతరం చేస్తోంది.

ఆధార్ యాప్‌కు ప్రజాదరణ క్రమంగా పెరుగుతోంది. ఇప్పటివరకు దాదాపు 7.5 కోట్ల మంది ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. ప్రజలు ఈ యాప్‌ను విస్తృతంగా వినియోగిస్తుండటం భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ), ప్రజల మధ్య కీలకమైన డిజిటల్ వేదికగా ఇది రూపుదిద్దుకుంటోందని తెలియజేస్తోంది. తద్వారా ఆధార్ నంబర్ కలిగినవారు తమ స్మార్ట్‌ఫోన్ల ద్వారానే వివిధ ఆధార్ సంబంధిత సేవలను సులభంగా పొందగలుగుతున్నారు.

86 లక్షలకు పైగా మొబైల్ నంబర్ వివరాలు, 22.16 లక్షల చిరునామాలను , 40.25 లక్షల మేర ఈ-మెయిల్ వివరాలను నవీకరించుకునేందుకు ఈ యాప్ వీలు కల్పించింది. ఈ సేవల ద్వారా ప్రజలు ఆధార్ కేంద్రాలను నేరుగా సందర్శించాల్సిన అవసరం లేకుండా యాప్ ద్వారానే తమ వివరాలను సులభంగా నవీకరించుకునే వీలు కలిగింది. ఈ యాప్ ద్వారా ఇప్పటివరకు 4.6 కోట్ల బయోమెట్రిక్ లాక్/అన్‌లాక్ లావాదేవీలు కూడా నమోదయ్యాయి. ప్రజల్లో భద్రతా సదుపాయాలపై అవగాహన, వాటి వినియోగం పెరుగుతున్నాయనడానికి ఇది నిదర్శనం. ఈ సదుపాయాల ద్వారా తమ బయోమెట్రిక్ వివరాల వినియోగంపై ప్రజలు మరింత నియంత్రణ కలిగి ఉండవచ్చు.

ఇంకా ఈ యాప్ ద్వారా 3.61 లక్షల ఆధార్ లాక్/అన్‌లాక్ లావాదేవీలు కూడా నమోదయ్యాయి. బయోమెట్రిక్ లాక్/అన్‌లాక్, ఆధార్ లాక్/అన్‌లాక్ సదుపాయాలు ఆధార్ నంబర్ కలిగినవారికి తమకు నచ్చినప్పుడు అదనపు గోప్యతా భద్రతను ఏర్పాటు చేసుకునే వెసులుబాటును కల్పిస్తున్నాయి. ఈ కార్యక్రమాలు ప్రభుత్వ డిజిటల్ ఇండియా దార్శనికతకు అనుగుణంగా వికసిత్ భారత్ సాధన దిశగా సురక్షితమైన, సులువైన, ఆధునిక సాంకేతికతతో కూడిన ప్రభుత్వ సేవలను పౌరులందరికీ అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరచడమే ప్రధాన లక్ష్యంగా ఉన్నాయి.

పోచారంలో కల్తీ పాల తయారీ కేంద్రంపై దాడి


హైదరాబాద్, నవంబర్ 6: ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ పాల దందాను ఫ్యూచర్ సిటీ పోలీసులు గుర్తించారు.

మహేశ్వరం జోన్ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (ఎస్ఓటీ) పోలీసులు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచారం గ్రామంలో కల్తీ పాలు తయారు చేస్తున్న కేంద్రంపై దాడి చేశారు.

ఈ ఘటనలో పాల వ్యాపారి అండె శ్రీశైలం (43)ను అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 100 లీటర్ల కల్తీ పాలు, హైడ్రోజన్ పెరాక్సైడ్, 35 కిలోల పాలపొడిని స్వాధీనం చేసుకున్నారు.

పోలీసుల వివరాల ప్రకారం.. పోచారం గ్రామానికి చెందిన అండె శ్రీశైలం పాల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. పాలలో హైడ్రోజన్ పెరాక్సైడ్, ధోల్‌పూర్ పాలపొడిని కలిపి కల్తీ చేసి హైదరాబాద్‌లోని వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది.

ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026పై తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో అవగాహన, శిక్షణ కార్యక్రమం



న్యూ ఢిల్లీ, నవంబర్ 6:తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) నవంబర్ 5, 2026న హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో గల పర్యావరణ భవన్‌లో ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026పై అవగాహనతో పాటు ఆచరణాత్మక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. కొత్త నిబంధనల ప్రకారం సంబంధిత ప్రభుత్వ శాఖలు, జిల్లా కలెక్టర్లు, పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థలకు ఉన్న చట్టబద్ధమైన విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రత్యక్షంగా, ఆన్‌లైన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) నిర్వహించే ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్‌డబ్ల్యూఎం) కేంద్రీకృత ఆన్‌లైన్ పోర్టల్‌ను ఎలా ఉపయోగించాలో ఆచరణలో చూపించడం కూడా కార్యక్రమ లక్ష్యం.


ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026కు రాష్ట్ర నోడల్ అధికారిగా, రాష్ట్ర మాస్టర్ ట్రైనర్‌గా వ్యవహరిస్తున్న టీజీపీసీబీ సీనియర్ పర్యావరణ ఇంజినీర్ శ్రీమతి ఎం. సుజనా శ్రీ శిక్షణ ఇచ్చారు. టీజీపీసీబీ సభ్య కార్యదర్శి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ (ఎంఏఉయూడీ), పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ (పీఆర్‌డఆర్‌డీ), జిల్లా కలెక్టర్ల, పట్టణ స్థానిక సంస్థలు (యూఎల్‌బీలు), గ్రామీణ స్థానిక సంస్థలు (ఆర్ఎల్‌బీలు), గ్రామ పంచాయతీలు (జీపీలు), పెద్ద మొత్తంలో వ్యర్థాలు ఉత్పత్తి చేసేవారి (బీడబ్ల్యూజీలు) చట్టబద్ధమైన బాధ్యతలను ఆ శిక్షణ కార్యక్రమంలో వివరించారు.

సీపీసీబీ కేంద్రీకృత ఆన్‌లైన్ ఎస్‌డబ్ల్యూఎం పోర్టల్ ఎలా పనిచేస్తుందో ముందుగా వివరించారు. ఆ తర్వాత పోర్టల్‌లోని సదుపాయాలను, వాటిని ఉపయోగించే విధానాన్ని ఆచరణలో చూపించారు. యూడీడీ, యూఎల్‌బీలు, ఆర్‌డీడీ, గ్రామ పంచాయతీలు, బీడబ్ల్యూజీలు పోర్టల్‌లో నమోదు చేసుకోవడం నుంచి దాన్ని ఉపయోగించడం ప్రారంభించే వరకు అన్ని దశలనూ వివరించారు. యూజర్ ఖాతా తెరవడం, దరఖాస్తుల సమర్పణ, పరిశీలన, వివరాల నమోదు, వ్యర్థాల నిర్వహణ కేంద్రాల నమోదు, జియో ట్యాగింగ్, తనిఖీలకు సంబంధించిన పనులు, వార్షిక రిటర్నులు, పెద్ద మొత్తంలో వ్యర్థాలు ఉత్పత్తి చేసేవారి విస్తృత బాధ్యత (ఈబీడబ్ల్యూజీఆర్) కింద జారీ చేసే ధ్రువపత్రాలు, అప్పీళ్లు, ఫిర్యాదుల పరిష్కారం, పోర్టల్‌లోని ఇతర సంబంధిత సదుపాయాలను శిక్షణలో చూపించారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారు పోర్టల్‌లో తమ పనులను స్వయంగా పూర్తి చేసుకునేలా వారికి వర్తించే లాగిన్ విధానాలను, ప్రతి దశలో నిర్వర్తించాల్సిన బాధ్యతలను, తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. నిబంధనల అమలులో సమన్వయం, పర్యవేక్షణ, నిబంధనలను ఏ మేరకు పాటిస్తున్నారో నివేదించడం, కేంద్రీకృత ఆన్‌లైన్ పోర్టల్‌లో సంబంధిత సమాచారాన్ని నిర్వహించడం వంటి అంశాల్లో ఆయా శాఖలు, అధికారుల పాత్రను కూడా శిక్షణలో వివరించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్?మల్కాజిగిరి జిల్లాల అధికారులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. మిగిలిన జిల్లాల అధికారులు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ శాఖల ప్రతినిధులు కూడా ప్రత్యక్షంగా హాజరయ్యారు.ఖ

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి: ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి నవంబరు 06(నేటి నిజం ప్రతినిధి) రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అధికారులకు సూచించారు. రైతులు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

సంగారెడ్డి మండలంలోని కులాబ్‌గుర్, కొత్లాపూర్ గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు, పంట కొనుగోళ్ల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులందరికీ సమాన ప్రాధాన్యత కల్పించాలని, దళారీ వ్యవస్థకు తావులేకుండా నేరుగా రైతుల నుంచే ధాన్యం సేకరించాలని అధికారులకు సూచించారు. సన్నధాన్యానికి ప్రకటించిన క్వింటాల్‌కు రూ.500 బోనస్‌ను అర్హులైన రైతులందరికీ అందించాలని, గత ఏడాది నుంచి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ కోతలు, పంట రుణాల సమస్యలు, ఎరువుల కొరత వంటి అంశాలను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరినట్లు వెల్లడించారు.

కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, తాగునీరు, నీడ వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ధాన్యం తేమ శాతం పరీక్షలు, తూకం ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా రవాణా ఏర్పాట్లు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. రైతులకు చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని కోరారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రైతు బాగుంటేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయని పేర్కొంటూ, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాలు సకాలంలో అందినప్పుడే వ్యవసాయ రంగం బలోపేతం అవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చక్రపాణి, ఆయా గ్రామాల సర్పంచులు, డీసీఎంఎస్ ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్ర పరిశోధనలో సిద్ధి పొందిన తాపసి సి.వి.రామన్

నవంబర్ 7 సి.వి.రామన్ జయంతి



సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేసి చూపించి, విశ్వ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెప లాడించిన మహా జ్ఞాని చంద్రశేఖర్ వెంకటరామన్ (సి వి రామన్). వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్‌ను శక్తివంతంగా చూపి, అబ్బుర పరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారు సర్ సివి రామన్. వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అందుకున్న విజ్ఞాన ఖని. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన మహోన్నతుడు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేసిన వ్యక్తిల్లో సర్ సీవి రామన్ మొదటివారు.

సీవీ రామన్ నవంబర్ 7, 1888 తమిళనాడులోని తిరుచురాపల్లిలో జన్మించారు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. తండ్రి విశాఖపట్నంలోని ఏవీఎన్ కళాశాలలో లెక్చరర్ గా పని చేయడం వల్ల రామన్ బాల్యం, విద్యాభ్యాసం అక్కడే జరిగింది. అనంతరం మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో చేరి 19 ఏళ్లకు ఫిజిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పాసై కలకత్తా ప్రభుత్వ ఆర్థికశాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్‌గా చేరారు. ఆ సమయం లోనే పరిశోధనలపై ఆసక్తి పెంచుకున్నారు.

పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేమిటి?. విదేశీయులే.. పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రామన్. రామన్ ముందు వరకూ సైన్స్‌లో నోబెల్ బహుమతులు పాశ్చాత్యులకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, తలమానికమైన పరిశోధన జరిపి సైన్సులో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారు. 'నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..' అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణ లోనే గడిపిన దార్శనికుడు.

''విజ్ఞాన శాస్త్ర సారాంశం, ప్రయోగ శాలల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశోధన, స్వతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మధించి వేస్తాయి'' అంటూ ఆయన చేసిన ప్రసంగం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఉదయాకాశంలోని వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడైనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్ఫటిక నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి. అందుకే ''విజ్ఞానం అత్యుత్తమైన సృజనాత్మక కళారూపం అని రామన్ ఎప్పుడూ చెబుతుండే వారు.

మెర్క్యూరీ ల్యాంప్ నుండి ఏకవర్ణ కాంతి తరంగాలను ఒక పారదర్శక యానకం గుండా ప్రసరింపజేస్తే, యానక ధర్మాలపై ఆధారపడి ఆ కాంతిలో కొంత భాగం వివర్తనం చెంది, తక్కువ తరంగ ధైర్ఘ్యం గల కాంతిగా బహిర్గత మౌతుంది. సముద్ర జలంపై ఇదే ప్రక్రియతో నీలి రంగు కాంతి బహిర్గతమవుతుంది. దీనినే 'రామన్ ఫలితం' (రామన్ ఎఫెక్ట్) అంటారు. రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతం. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని, దాని వల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్ధాంతాల ద్వారా రుజువు చేశారు రామన్. అప్పటికున్న అరకొర సదుపాయాలతోనే మన దేశ విజ్ఞాన కిరణాలను నలుదిశలా ప్రసరింప జేశారు.

సూర్యుని నుంచి వెలువడే తెలుపు వర్ణపు కాంతి వాయువులోని అణువులపై పడి, వాటి ప్రయాణ దిశను మార్చు కుంటాయని తన పరిశోధనల ద్వారా తెలుసుకున్న సి.వి. రామన్ ఓ సిద్ధాంతాన్ని సూత్రీకరించాడు. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని 1928 సంవత్సరం, ఫిబ్రవరి 28న రామన్ మొట్ట మొదటిసారి ప్రకటించారు.

పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింప చేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చు కుంటుంది. ఈ విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించాడు. అతను అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28 న "రామన్ ఎఫెక్టు" ఆవిష్కరించడం జరిగింది. ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటీష్ ప్రభుత్వం 1929 లో "నైట్ హుడ్" బిరుదుతో సత్కరించింది. ఈ రామన్ ఎఫెక్టు అసామాన్య మైనదని, అందులో 200 రూపాయలు కూడా ధర చేయని పరికరాలతో ఆ విషయ నిరూపణ జరగడం అద్భుతమైనదని ప్రపంచ శాస్త్రజ్ఞులంతా రామన్ ను అభినందించారు.

అఖండ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్ కు ఎన్నో గౌరవ డాక్టరేట్లు లభించాయి. 1924 లో ఇంగ్లండ్ "రాయల్ సొసైటీ" సభ్యుడయ్యాడు. 1928 లో రామన్ కు "సర్" బిరుదు దక్కింది. 1947 లో ప్రతిష్ఠాత్మకమైన "ఫ్రాంక్లిన్ మెడల్" లభించింది. తన అనన్య సామాన్య పరిశోధనా సామర్థ్యంతో ఫిజిక్స్ రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపు కొంటున్నాం. 1987 ఫిబ్రవరి నుండి ప్రతీ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం అధికారకంగా జరుపుతోంది.

రామన్ నూటికి నూరుపాళ్ళూ భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, పరిశోధనలు జరిపి సైన్సులో శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారాయన.

1913 లో సాహిత్యంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అనంతరం సైన్సు రంగంలో విజయ ధంకా మ్రోగించిన అఖండ ప్రజ్ఞాశాలి రామన్ ఒక్కరే కావడం దేశానికి గర్వకారణం. రామన్ పరిశోధనలు సైన్సులో, పారిశ్రామిక రంగంలోనూ క్రొత్తపుంతలు త్రొక్కడానికి దారితీసింది. శాస్త్ర రంగంలో రామన్ స్పెక్ట్రో స్కోపీ ఆవిర్భావానికి "భారతరత్న", 1957 లో "లెనిన్ శాంతి బహుమతి" లభించాయి. కాంతి ప్రసరణపై జరిపిన పరిశోధనలకు "నోబెల్ బహుమతి" లభించింది. స్వాతంత్ర్యం రాగానే రామన్ కు మొట్టమొదటి నేషనల్ ప్రొఫెసర్ గా ప్రభుత్వం నియమించి గౌరవించింది. 1948 లో బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ గా రిటైరయ్యారు. దృష్టి, కాంతి, ధ్వని, వర్ణాలు, ద్రవాల తలతన్యత, ఖనిజాలు, డైమండ్, క్రిస్టల్ తదితర అంశాలపై పరిశోధనలు జరిపిన సి.వి. రామన్ సుమారు 465 పరిశోధన పత్రాలను వెలువరించాడు. వాటిని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగుళూరు వారు సేకరించి భద్రపరిచారు. 1949 లో బెంగుళూరులో రామన్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ స్థాపించి, 1970 నవంబరు 27 న ఆయన మరణించే వరకూ, ఆ సంస్థలో పరిశోధనలు జరిపి, మన దేశంలో సైన్సు అభివృద్ధికి మార్గదర్శకు లయ్యారు. 1971 నవంబర్ 21 న సీ.వీ. రామన్ పోస్టేజి స్టాంపును భారత ప్రభుత్వం వెలువరించి ఆ మహా శాస్త్రజ్ఞుడిని గౌరవించింది.



-రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

చదువు, సంస్కారాలే ఉజ్వల భవితకు పునాది

లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, కాలమిస్టు, విశ్రాంత ప్రిన్సిపాల్



హైదరాబాద్, నవంబర్ 6:ప్రతి వ్యక్తి ఎదుగుదలకు పటిష్టమైన పునాది తాను ఆర్జించిన విద్య, సంస్కారవంతమైన జీవనశైలి మాత్రమే అని ప్రముఖ కాలమిస్టు, విశ్రాంత ప్రిన్సిపాల్, లీడ్ ఇండియా అధ్యక్షులు లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ రోజు మంచిర్యాల జిల్లాకు చెందిన పిఎమ్ శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రేచిని ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ విజ్ఞాన సమపార్జన ఒక నిరంతర ప్రక్రియ అని, ప్రతి రోజు, ప్రతి క్షణం తెలియని విషయాలను తెలుసుకోవడానికి కృషి చేయాలని సూచించారు. అర్థం కాని పాఠ్యాంశాలను అడిగి తెలుసుకోవాలని, అజ్ఞానమనే చీకట్లోంచి జ్ఞానమనే వెలుగులోకి రావాలని కోరారు. స్వల్ప, మాధ్యమిక, దీర్ఘకాలిక లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని దశల వారీగా సాధిస్తూ సమోన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. చదువుకు పేదరికం అడ్డుకాదని, కసితో కృషి చేసి చదువుల తల్లి దీవెనలతో జ్ఞానవంతులు, సద్గుణవంతులు కావాలని మార్గనిర్దేశం చేశారు. లీడ్ ఇండియా-2047 స్వచ్ఛంద సంస్థ బాధ్యులు శ్రీనివాసాచారి చారి, నర్సింహులు, సత్యప్రకాశ్ శిక్షకుల నేతృత్వంలో తల్లితండ్రులకు తమ పిల్లల చేతుల మీదుగా పాదపూజ చేయించారు. అనంతరం అతిథులను హెచ్ఎం ప్రదీప్ నాయకత్వంలో పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది.

గ్రంథ ఆవిష్కరణ శాస్త్రీయ సంగీతం ప్రదర్శలు గాన సభ నిర్వహణలో ఉచితం

హైదరాబాద్, నవంబర్ 6 (నేటినిజం ప్రతినిధి): గ్రంథ ఆవిష్కరణ సాహితీ సమావేశాలు శాస్త్రీయ సంగీత కార్యక్రమాలు ఉచితం గా ఇకపై శ్రీ త్యాగరాయ గానసభ నే నిర్వహించే సంచల తీర్మానం పాలక మండలి లో చేసినట్లు గాన సభ అధ్యక్షుడు కళా జనార్థన మూర్తి పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు గతం లో వివిధ సంస్థల వారికి సాహితీ, శాస్త్రీయ సంగీత కార్యక్రమాలకు ఉచితం గా ఇవ్వడం జరిగిందని చెప్పారు ఇక మీదట గాన సభ పుస్తక ఆవిష్కరణ శాస్త్రీయ సంగీత కార్యక్రమాలను తామే నిర్వహిస్తాం అని వీటికి అయ్యే వ్యయం బ్యానర్స్, ప్రచారం వంటివి కూడా గాన సభ భరిస్తుందని వివరించారు రచయితలు తాము అతిథుల్ని ఎంచుకునే అవకాశం కూడా కల్పిస్తాం అని చెప్పారు.


కార్యక్రమాన్ని వారు ఎంచుకున్న నమ యానికి అందుబాటులో ఉన్న హల్ ను కేటాయిస్తాము అని స్పష్టం చేశారు రచయితలు కళా కారులు ఈ వెసులుబాటును సద్వినియోగం చేసుకుని త్యాగరాయ గానసభ కార్యాలయం లో సంప్రదించవచ్చు అని చెప్పారు గాన సభ పూర్వ అధ్యక్షుడు కళా సుబ్బారావు స్మృతి కి నివాళి గా ఖర్చులు భరిస్తూ ఈ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని గతం లోనూఆయన పేరిట ఉచిత కళ్యాణ వేదికలు పేద వారికి అందించిన విషయం చెబుతూ ఆ పథకం గత మూడు సంవత్సరాలు గా విజయవంతం గా అమలు అవుతున్న విషయం గుర్తు చేశారు



సభలో ప్రసంగిస్తున్న త్యాగరాయ గానసభ అధ్యక్షులు కళా జనార్థనమూర్తి. వేదికపై కళా రామచంద్ర మూర్తి, కళా మహా లక్ష్మీ, ఎస్వి. శ్రీనివాస్, కళా పద్మజ నీలిమ, తళ్ళపల్లి చక్రపాణి, భమిడి ఉష, కళా లలిత, గుండవారపు గీతా దేవి, బండి శ్రీనివాస్, బండి నాగ జ్యోతి, సిహెచ్వి ప్రసాద్ తదితరులు.

వృధా నీటిని వినియోగించుకుని కరువును అధిగమించాలి

కన్నెపల్లి వద్ద కాపర్ డ్యామ్ నిర్మిస్తే నెలకు 30 టీఎంసీల నీరు
రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని కరువు కోరల్లోకి నెడుతున్నారు-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



కరీంనగర్, నవంబర్ 6:రాష్ట్రం కరువుతో తల్లడిల్లుతున్నా సముద్రంలో వృధాగా కలిసిపోతున్న నీటిని ప్రభుత్వం వినియోగించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి విమర్శించారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కరువు సమయంలో తాగు, సాగునీరు అందించేలా కేసీఆర్ ప్రాజెక్టులు నిర్మించారని పేర్కొన్నారు. మూడేళ్లలో పూర్తయిన ప్రాజెక్టు మరమ్మతులకు మూడేళ్లుగా అడుగు ముందుకు పడడం లేదని, ముఖ్యమంత్రి ఆలోచన ఎత్తిపోతలను అడ్డుకునేలా ఉందని ఆరోపించారు. ఇప్పటివరకు 750 టీఎంసీల నీరు వృధా అయిందన్నారు.

కన్నెపల్లి వద్ద కాపర్ డ్యామ్ నిర్మిస్తే 20 వేల క్యూసెక్కుల నీరు అందుబాటులోకి వస్తుందని, కేవలం రూ.100 కోట్లు ఖర్చు చేసి నీటిని ఎత్తిపోస్తే కరువును అధిగమించవచ్చని జీవన్ రెడ్డి అన్నారు. నెల రోజుల్లో డ్యామ్ పూర్తి చేసి, నెలకు 30 టీఎంసీల చొప్పున ఐదు నెలల్లో 150 టీఎంసీల నీటిని అందుబాటులోకి తీసుకురావచ్చని తెలిపారు. ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారం వరద ఉధృతి సమయంలో గేట్లు దించవద్దని, మేడిగడ్డలో ఏదో బ్లాక్‌కు మరమ్మతులు చేయాలని సూచించిందన్నారు. అన్నారం, ఆరు బ్లాకుల్లో నాణ్యత సమస్యలు లేవని, సుందిళ్లలో నాణ్యత ప్రమాణాలు స్థిరంగా ఉన్నాయని పేర్కొన్నారు. అన్నారం గేట్లు ఎత్తితే నీటిని ఎలా ఎత్తిపోస్తారన్న సీఎం వ్యాఖ్యలు హాస్యాస్పదమని విమర్శించారు. సీతారాం ప్రాజెక్టుకు ఒక నియమం, కన్నెపల్లికి మరో నియమమా అని ప్రశ్నించారు.

ఆరుతడి పంటలు సాగు చేయాలని చెబుతున్న ప్రభుత్వం రైతులకు డ్రిప్ సౌకర్యం కల్పించడం లేదని విమర్శించారు. ఎకరానికి రూ.30 వేల ఖర్చయ్యే రెయిన్ డ్రిప్‌కు రాయితీ ఇవ్వాలని, రైతు భరోసాపై ఫేక్ మెసేజ్‌లు పంపకుండా వెంటనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని, రాయితీపై విత్తనాలు అందించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే ఆలోచనతో రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని కరువు కోరల్లోకి నెడుతున్నారని ఆరోపించారు.

జగిత్యాల పాత ఎమ్మార్వో భవనం కూల్చిన స్థలంలో పెట్రోల్ బంపు ఏర్పాటుతో మిగిలిన రెండెకరాల భూమి విలువ దెబ్బతింటుందని అన్నారు. కొత్త బస్టాండ్ వద్ద పెట్రోల్ బంక్ విషయంలో ఏడాదిగా సివిల్ కోర్టుకు వెళ్లాలని చెబుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా బీఆర్ఎస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, నాయకులు మునీరోద్దీన్ మున్నా, నల్ల స్వామిరెడ్డి, వెంకటేశ్వరరావు, దేవేందర్ నాయక్, శీలం ప్రవీణ్, గాజుల రాజేందర్, కొయ్యడి మహిపాల్, దుర్గయ్య తదితరులతో పాటు పలువురు సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

ఎండిపోయిన ప్రతి ఎకరానికి నష్టపరిహారం ఇవ్వాల్సిందే.. హరీశ్‌రావు డిమాండ్

న్యూఢిల్లీ, నవంబర్ 6:కాంగ్రెస్ ప్రభుత్వ విద్యుత్ కోతల కారణంగా వేలాది ఎకరాల్లో వరి పంటలు ఎండిపోయాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని చిలిపిచెడ్, హత్నూర మండలాల్లో ఎండిపోయిన వరి పంట పొలాలను ఆయన సందర్శించారు. పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలవుతున్నా కనీసం ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా అటువైపు కన్నెత్తి చూడటం లేదని ఈ సందర్భంగా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని హరీశ్ రావు ఎదుట వాపోయారు. రైతుబంధు పథకం కింద పూర్తిస్థాయిలో సాయం అందలేదని, కేవలం ఒక్క ఎకరానికే డబ్బులు వేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఆరోపించారు.

రేవంత్ రెడ్డి ప్రకటించిన రైతు రుణమాఫీ కూడా బోగస్ అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ గ్రామంలో పది మందిలో కనీసం ఒక్కరికైనా రుణమాఫీ కాలేదని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ ఇతగబచ్చిన హామీలను నమ్మి మోసపోయామని, మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే తమ కష్టాలు తీరుతాయని హరీశ్ రావు వద్ద పేర్కొన్నట్లు బీఆర్ఎస్ వెల్లడించింది.

ఈ సందర్భంగా హరీశ్ రావు రైతులకు ధైర్యం చెప్పారు. రైతులు అధైర్యపడవద్దని, రానున్న రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి మెడలు వంచి రైతుల సమస్యలను పరిష్కరించేలా పోరాడతామని భరోసా ఇచ్చారు. ఎండిపోయిన ప్రతి ఎకరానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

పెండింగ్‌లో ఉన్న రైతుబంధు నిధులను విడుదల చేయడంతోపాటు రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హరీశ్ రావు స్పష్టం చేశారు.

నేడు నర్సాపూర్ ఎమ్మెల్యే ఏబబీనితిబిజీలజీనితిబితి గారి ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గం చిలిపిచెడ్, హత్నూర మండలాల్లో ఎండిపోయిన వరి పంట పొలాలను సందర్శించి, పంట నష్టపోయిన రైతులను పరామర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఏఃఖీఊజీతీతిబష్ట గారు

వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలవుతున్నా.. కనీసం ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ఇటువైపు కన్నెత్తి చూడలేదని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డ అన్నదాతలు.రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారని కేవలం ఒక్క ఎకరానికే వేసి రేవంత్ సర్కార్ చేతులు దులుఒ ర్కుందని హరీశ్ రావుకు మొరపెట్టుకున్న రైతులు.

వేములవాడ గౌతమ్ మోడల్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు దీపావళి సంబరాలు



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 6:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ ప్రాంగణంలో ముందస్తు దీపావళి వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. పండుగను పురస్కరించుకుని విద్యార్థులు పాఠశాల ఆవరణలో తీర్చిదిద్దిన రంగురంగుల రంగవల్లులు, ప్రమిదల అలంకరణలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ ఉమా రమేష్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి టపాసులు కాల్చి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఉమా రమేష్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతను అర్థం చేసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అలాగే దీపావళి నాడు బాణసంచా కాల్చే సమయంలో పిల్లలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరిగా పెద్దల పర్యవేక్షణలోనే టపాసులు కాల్చాలని సూచించారు.ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపల్ హరికిషన్, ప్రీ-ప్రైమరీ ఇన్‌ఛార్జ్ విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అందరూ ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hydera bad-500020. Telang ana. 'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93.
E-mail :netinijam93 @gmail.com.